కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 6, డిసెంబర్ 2024 16 పేజీలు



## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



16లో.. జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలెక్కడ?





- మార్కెట్‌లో యదేచ్ఛగా విక్రయాలు
- మొక్కుబడిగా అధికారుల తనిఖీలు
- ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల పశువులు మృత్యువాత పడుతున్నాయి
- అతిగా ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు

2 లో..

కరీంనగర్, ప్రభాతవార్త:

పర్యావరణానికి ప్లాస్టిక్ పెనుభూతంగా మారుతోంది. ఉదయం లేచిన దగ్గరి నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరి జీవితంలో ప్లాస్టిక్ భాగమైపోయింది. దీంతో ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పుగా మారుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినప్పటికీ ఎక్కడా అమలు కావడం లేదు. బహిరంగంగానే మార్కెట్‌లో ప్లాస్టిక్ పాలిథీన్ కవర్ల అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడంలేదు.నిషేధాజ్ఞలు అమలు చేయాల్సిన అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.. ప్రభుత్వ సర్క్యులర్ మేరకు 1 జులై 2022 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యూపి) వస్తువులు నిషేదిస్తున్నట్లు ప్రకటించింది. నిబంధనల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే.

## నేల మనకు తల్లితో సమానం..



2 లో..

**నేల తల్లిని కాపాడుకోవడం మనందరి బాధ్యత**
**తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: మానవాళికి ప్రకృతి ప్రసాదించిన సహజ వనరుల్లో నేల ఒకటని, నేల మనకు తల్లితో సమానమని, నేల తల్లి భూమాత అని సంభోదిస్తామని, నేల ఎన్నో రకాల సూక్ష్మ జీవులకు ఆవాసాన్ని కల్పిస్తుంది, కానీ ప్రస్తుతం వ్యవసాయ రంగం పరంగా నేల తల్లిని కాపాడుకోవడం భవిష్యత్తు తరాల వారికి సారవంతమైన నేలలను అందించడం అందరి బాధ్యత అని తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నేలల దినోత్సవం, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవం గ్రామ నవ నిర్మాణ సమితి స్వర్ణోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా ...

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టుపై భగ్గుమన్న హుజురాబాద్..



2 లో..

**తెలంగాణలో నియంతపాలన నడుస్తుంది..**
**కౌశిక్, హరీష్‌రావులను వెంటనే విడుదల చేయాలి..**
**బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**

జమ్మికుంట /హుజురాబాద్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నియంతపాలన నడుస్తుందని, పౌరుల ప్రాథమిక హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తుందని దానికి నిదర్శనం, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జగదీష్ రెడ్డిలతో పాటు టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను అక్రమంగా హైద్రాబాద్‌లో అరెస్టులు చేయడంతో, ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గం భగ్గుమంది. శాసనసభ్యుని ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, పోలీస్ ఉన్నతాధికారుల అనుమతితో జుబ్లిహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, అక్కడ పోలీసులు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా అతనిపై తప్పుడు కేసులు బనాయించి, అరెస్టులు చేయడాన్ని గురువారం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లదకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసనలు నియోజకవర్గంలో ఒక్కసారిగా భగ్గుమన్నాయి.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలెక్కడ?

మొదటి పేజీ తరువాయి..

**నిషేధించిన ప్లాస్టిక్ జాబితాలో...**

బెలూన్లకు వాడే ప్లాస్టిక్‌స్టిక్స్, ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, ఐస్ క్రీం ప్లాస్టిక్ పుల్లలు, అలంకరణకు వాడే థర్మాకోల్, ప్లాస్టిక్ ప్లేట్లు. కప్పులు, ప్లాస్టిక్ గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, వేడి పదార్థాలు, స్వీట్ బాక్సులకు వాడే పల్చటి ప్లాస్టిక్ ఆహ్వాన పత్రాలు, సిగరెట్ ప్యాకెట్లు, వంద మైక్రాన్లలోపు ఉండే ప్లాస్టిక్ పీవీసీ బ్యానర్లు, ద్రవ పదార్థాలను కలిపేందుకు వాడే పుల్లలు, క్యాండీ స్టిక్స్ మొదలగు పాలిథీన్ కవర్లు, తదితర సింగిల్ యూజ్ వస్తువులను ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ఉన్నాయి.

**యదేచ్ఛగా ప్లాస్టిక్ విక్రయాలు...**

ఉత్తర్వులు జారీ చేసిన రెండు ఎండ్లు గడిచినప్పటికీ, మొదట్లో కొంత ప్లాస్టిక్ వినియోగం మందగించినా తిరిగి షరామామూలే అన్నట్లు ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. కిరాణ దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, టిఫిన్ సెంటర్లు, చికెన్, మటన్ షాపుల నుంచి మొదలుకుని పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ వరకు అంతటా నిషేధిత ప్లాస్టిక్ ఉపయోగిస్తున్నారు. విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్ వల్ల జిల్లాలో ప్రధానంగా పట్టణాలో చెత్త కుప్పలను తలపిస్తోంది. మురికి కాలువలు, చెరువులు, కుంటలు, జలాశయాలు, రోడ్డు ఇలా ఒకటేంటి నగరం మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతోంది. మురికికాల్వలు, ఇతర డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడం వల్ల వర్షం నీరు పోటెత్తినప్పుడు మురుగు నీరు రోడ్లపైకి వచ్చి చేరుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల పశువులు, మేకలు లాంటి జంతువులు మృత్యువాత పడుతున్నాయి. ఇన్ని అనర్థాలకు కారణమైన ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ సర్కారు తీసుకున్న నిర్ణయం జిల్లాలో అమలుకు నోచుకోవడం లేదు. గతంలోనూ సర్కారు ఇదే విధంగా ప్లాస్టిక్ నిషేధంపై హడావుడి చేసినప్పటికీ పెద్దగా ఫలితం లేకుండా పోయిందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ నగరపాలకసంస్థ అధికారులు, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ఉన్నతాధికారులు,అదే విధంగా గ్రామాల్లో సైతం అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుండగా కింది స్థాయి సిబ్బంది అమ్మకం దార్లతో కుమ్మక్కయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం మామూళ్ల వసూళ్ల చేసుకోవడం కోసమే అధికారులు అడపాదడపా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్లాస్టిక్‌ను తగలబెడితే దాని నుంచి వెలువడే టాక్సిన్స్ అత్యంత ప్రమాదకరమైందని, ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపిస్తుందని డాక్టర్లు చెబుతున్నారు.. . వాటిని పశువులు తినడం వల్ల వాటికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఆ పాలు కలుషితమవుతాయి. పాలిథీన్ కవర్లు భూమిలో కలిసి పోవడానికి కొన్ని లక్షల సంవత్సరాలు పడుతోంది. అతిగా ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు తప్పదని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంబంధిత శాఖలు, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ వేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం నగర ప్రజల జీవనంలో భాగంగా మారిపోయిన నేపథ్యంలో నిషేధం అంత సులువు కాదనే అభిప్రాయం కాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. కానీ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చట్టాన్ని కఠినంగా అమలు చేస్తేనే కరీంనగర్ జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం సాధ్యమని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మరి ప్లాస్టిక్ నిషేధంపై జిల్లా యంత్రాంగం ఏటువంటి చర్యలు చేపడుతారో వేచి చూడాలి.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టుపై భగ్గుమన్న హుజురాబాద్..







మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, తక్కల్లపల్లి సత్యనారాయరావులు విలేకరుల సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు తీవ్రంగా ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఇచ్చిన ఆరు హామీలను నేరవేర్చకపోగా, యదాది పాలనలో వారు చేసిన తప్పిదాలను ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాళ్ల గొంతుకైలన హరీష్‌రావు, కౌశిక్ రెడ్డిలను అరెస్టులు చేయడం వారి నియంతృత్వ పరిపాలనకు నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతను.. పూటకోతీరు

మాటను.. తప్పులను, ఒప్పులుగా ప్రజలకు చెప్పిందే పలుమార్లు చెప్పి ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారని బిఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో.. మూసి ప్రక్షాళన పేరుతూ వేలాది కోట్ల రూపాయలు ఢిల్లీకి బ్యాగులు మోస్తూ, పదవులను కాపాడుకుంటున్నారని బండ శ్రీనివాస్ తీవ్రంగా అరోపించారు.

రేవంత్ రెడ్డి తీరును ప్రజలంత గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతారని బిఆర్ఎస్ నేతలు జోస్యం చెప్పారు. ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయలేని ప్రభుత్వం. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను అరెస్టుల పాలన కొనసాగిస్తుందన్నారు. తక్షణమే కౌశిక్ రెడ్డిపై, హరీష్‌రావుపై జగదీష్ రెడ్డిలపై పెట్టిన అక్రమ కేసులను ఉప

సంహరించుకోని, బేషరతుగా వారిని విడుదల చేయాలని హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్‌లో రాస్తారోకో, జమ్మికుంట, వీణవంకలో సిఎం దిష్టబొమ్మ దగ్ధం చేస్తూ ఆందోళనలు చేపట్టారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ, దళితబంధు సాధన సమితి అరెస్టులను తీవ్రంగా ఖండించింది. దళిత బంధు బకాయిల కోసం కౌశిక్ రెడ్డి ప్రశ్నించినందుకే ఆయన తప్పుడు కేసులు పెట్టారని సాధన సమితి తప్పంగా ఖండించింది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని దళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి సురేష్, కొలుగూరి నరేష్, ఆకినపల్లి ఆకాష్, దానరవు నాగరాజులు హెచరించారు. తమ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం వల్ల నియోజకవర్గంలో ఆయనకు మరింత బలం పెరిగిందే తప్ప.. ఇంక ఒరిగేదేమి లేమదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మాడ సాదవరెడ్డి, గాజుల భాస్కర్, పాతకాల మేష్, పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య, ప్రతాప్ తిరుమల్ రెడ్డి, నీల కుమార్, తాళ్లపెల్లి మహేష్, అపరాజ మత్యం రాజు, మక్కపెల్లి కుమారస్వామి, విడపు అనురాగ్, శివసాయి, మద్ది సంపత్, బోగం వెంకటేష్‌లతో పాటు నియోజకవర్గంలో వందలాది మంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టుపై రోడ్లపైకి వచ్చిన నిరసనలు తెలిపారు.





## నేల మనకు తల్లితో సమానం....

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు సంక్షేమ సంఘాలు ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ, వ్యవసాయ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులు అందరూ సమిష్టిగా ఐక్యంతో ఒక్కటై ఈ ప్రకృతి వ్యవసాయం ను కనుమరుగవకుండా వుండేలా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలు కూడా దీనిలో భాగం కావాలని తెలిపారు. డా. షేక్ ఎన్ మీరా, ఏటిఏఆర్ఐ డైరక్టర్, జోన్ ఎక్స్, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ అభివృద్ధి రైతుల సంక్షేమం దేశానికి వెన్ను తెచ్చె విధంగా 3,4 సంవత్సరాలలో ఏ విధంగా కార్యాచరణ నిర్వహించాలో దృష్టి సాధించాలని కోరారు. అలాగే ఐక్య రాజ్య సమితి అనే సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 వ తేదిన జరుపుకునే ప్రపంచ నేలల దినోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం మట్టి గణాంకాల సేకరణ, పర్యవేక్షణ, నిర్వహణ పై దృష్టి పెట్టాలనే నేపధ్యంపై రైతులతో పాటు ప్రతి ఒక్కరికి నేల, దాని యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని కోరారు. అంతే కాకుండా రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన రావడం కోసం దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలు, 30,000 కృషి సఖీలు ( మహిళలు) ద్వారా శిక్షణ ఇచ్చే విధంగా 10,000 జీవ వనరుల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పంట దిగుబడికి అతి ముఖ్యమైన సేంద్రియ కర్బన శాతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరుగుతుందని తెలిపారు. ఇటువంటి గొప్ప ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కెవికే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి, కెవికె హెడ్, సీనియర్ సైంటిస్ట్, డా. ఎన్ వెంకటేశ్వర్ రావు లు మాట్లాడుతూ.... రైతులను చైతన్యపరుస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపే విధంగా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ ను గోమాత, భూమాత, భరత మాత అనే నినాదంతో 3 సంవత్సరాల పాటు 2 (జమ్మికుంట, సైదాపూర్) మండలాలలోని 8 గ్రామాలలో 6340 మంది రైతులతో 10000 ఎకరాలలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో ఎక్కువ పెట్టుబడి లేకుండా ఆవు మూత్రం, ఆవు పేడ, పచ్చి రొట్టె ఎరువులతో నేల సారాన్ని పెంచడం, ప్రకృతి సిద్ధమైన కషాయాలు వంటివి ఉపయోగించడం వల్ల తెగుళ్ళు, పురుగుల నియంత్రణతో పాటు రసాయన ఎరువులు, పురుగు మందులు లేకపోవడం వల్ల నాణ్యమైన పంటను పండించడం వల్ల ఆరోగ్యంను మెరుగుపరుచుకునే దిశగా ముందుకు వెళ్ళే విధంగా ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ నవ నిర్మాణ సమితి సంస్థను 1974 లో స్వర్గీయ పరిపాటి జనార్ధన్ రెడ్డి స్థాపించి యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంస్థ స్వర్ణోత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంస్థ యాభై సంవత్సరాలలో కృషి విజ్ఞాన కేంద్రం, ఇతర ప్రాజెక్ట్స్ ద్వారా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య మొదలగు వాటిపై అవగాహన కల్పిస్తూ సేవ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, కేవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి. కుమారస్వామి, డాక్యుమెంటేషన్ ఆఫీసర్ రమాకాంత్, ఫీల్డ్ స్టాఫ్, ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర

**కాంగ్రెస్ నాయకులకు విప్ లక్ష్మణ్‌మార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల పిలుపు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెసు నాయకులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారు. గురువారం జగిత్యాల ఇందిరభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. తాటిపర్తి వినూత్న రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, తదితరులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించగా వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ పటిష్టతకు పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు,నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు,అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొంతున్నదని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు గాజంగి నందయ్య,చరిష్మా రెడ్డి, బండ శంకర్,నక్కు జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్నంమదూకర్ రెడ్డి, కొండ్ర రామచంద్రారెడ్డి,కృష్ణహరి, జితేందర్ యాదవ్, బేతి శంకర్ రెడ్డి, వేముల సుభాష్,మహేందర్ రెడ్డి, సుభాష్, పిప్పరి అనిత, నాగిరెడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా..గొల్లపల్లి రహదారి

## -ఆరు నెలల కాలంలో రోడ్డు ప్రమాదం లో ముగ్గురి మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త:



ఇటీవలో కాలంలో గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రతి నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల రోడ్డుపైకి వచ్చినవారు ఇంటికి వెళ్లే వరకు ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది గత ఆరు నెలల కాలంలోనే మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారులు ముగ్గురు మృతి చెందారు. ఎంతోమంది ప్రమాదాల బారిన పడ్డారు వాహన ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయి కడుపుకోత మిగిల్చింది.రోడ్డుపైకి వాహనంతో ఎక్కితే ఇంటికి చేరే వరకు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. నల్లగుట్ట వద్ద కారు బైక్ ను ఢీకొన్న ఘటనలో బుగ్గారం మండలం శేకల్ల గ్రామానికి చెందిన యువకుడు తలకు గాయమై చికిత్స పొందుతూ మృతి చెందాడు చేతికి అందివచ్చిన కొడుకు మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.కెడిసీసీ బ్యాంకు వద్ద పెట్రోల్ ట్యాంకర్ బైక్ ను ఢీకొన్న ఘటనలో బోయినపల్లి మండలానికి చెందిన వ్యక్తి తలపై నుండి లారీ వెళ్ళటంతో అక్కడికక్కడే మరణించాడు దాంతో భార్య ,చిన్న పిల్లాడు అనాదలయ్యారు.నెల రోజుల క్రితం బస్టాండ్ వద్ద జరిగిన ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి తలకు గాయమై చికిత్స నిమిత్తం హైదారాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. కొద్ది రోజుల క్రితం బస్టాండ్ వద్ద లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా తృటిలో ప్రాణాపాయం తప్పి చేతికి తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. చెప్పుకుంటు పోతే ప్రతి నిత్యం మండల కేంద్రంలో వాహనదారులు రోడ్డు ప్రమాదం బారిన పడి గాయాల పాలవుతున్నారు. బస్టాండ్ ప్రాంతం లో వర్షా కాలం లో వరదకు ఇసుక ,మట్టి కొట్టుకు వచ్చి బస్టాండ్ వద్ద రోడ్డు కిరువైపులా కుప్పలుగా ఉండడంతో రోడ్డు కుంచించుకు పోయింది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ అండ్ బి,పంచాయతి అధికారులు మట్టి కుప్పలను తొలగించి రోడ్డు వరకు ఉన్న చిరు దుకాణాలు తొలగించి డివైడర్లు,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

### డివైడర్లు ఏర్పాటు చెయ్యాలి

**-ఆవుల వెంకటేష్ యాదవ్ యువజన సంఘాల నాయకులు**



ప్రధాన రహదారి పై స్పీడ్ బ్రేకర్లు, డివైడర్లు లేకపోవడం వల్ల వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు నిలిపి వేసిన రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ల పనులు తొందరగా పూర్తి చేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

### బస్టాండ్ వద్ద ఇసుక,మట్టిని తొలగించాలి

**-జడల రాము దుకాణదారుడు**



వర్షాకాలంలో వరదకు ఇసుక, మట్టి కొట్టుకవచ్చి బస్టాండ్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉండటంతో రోడ్డు కుంచిపోయింది అట్టి మట్టి, ఇసుకను గ్రామ పంచాయతీ,అర్ బి అధికారులు బ్లేడ్ బండితో తొలగించి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## నేరాలు-దారుణాలు

## ఆర్థిక మానసిక పరిస్థితులతో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ పోలీసుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన వుటూరి సాయి తండ్రి అయిన దినేష్ కుమార్ 52 సంవత్సరాలు అను వ్యక్తి గత 20 సంవత్సరాల నుండి జగిత్యాల పట్టణం లో లేడీస్ ఎంపోరియం నడిపిస్తూ జీవిస్తున్నాడు తేది 04.12.2024 బుధవారం రోజున మధ్యాహ్న సమయంలో తిప్పన్న పేట గ్రామ శివారులో గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా ఆస్పత్రిలో చేర్పించారు పరిస్థితి చేదాడడంతో గురువారం ఉదయం మరణించాడు లేడీస్ ఎంపోరియం వ్యాపారం సరిగ్గా లేదని ఆర్థిక పరిస్థితి సరిగా లేక మానసికంగా భాదపడుతూ ఉండేవాడని తన కొడుకు ఊటూరి సాయి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## భార్య అనారోగ్యాన్ని తట్టుకోలేక భర్త ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త :

మల్యాల మండలం మ్యేడ పల్లి గ్రామంలో తొట్ల రాయమల్లు (64)అనే వ్యక్తి తన భార్య అనారోగ్యాన్ని తట్టుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్యాల మండలం లో విషాదం నెలకొల్పింది, మర్యాద ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు,, రాయమల్లు భార్య గత కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది దాంతో తన భార్య బతుకుకపోతే తాను ఒంటరిని అవుతానని మనస్తాపం చెంది బుధవారం రాత్రి తన ఇంటి ముందు గల పాత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు, మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉండగా వారికి పెళ్లి అయింది, భార్య వీరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## నేల ఆవశ్యకతపై రైతులకు అవగాహన

ధర్మపురి ప్రభాతవార్త:




సారవంతమైన నేలతోనే దిగుబడి అధికంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారిని సిందూజ అన్నారు.మృత్తిక దినో త్సవం సందర్భంగా ధర్మపురి, రాజారం రైతు వేదికలలో బుధవారం నేల ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. సారవం తమైన మట్టిని కొట్టుకపోకుండా చూడాలని, సేంద్రియ ఎరువులను వాడాలని వివరించారు. ప్రతిసారి ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేయాలని, దాంతో అధిక దిగుబడి లభిస్తుందని వివరిం చారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు నవ్య, అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

ధర్మపురి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని బిజెపి నాయకుడు కన్నం అంజయ్య ఆరోపించారు. బిజెపి ఆధ్వర్యంలో ధర్మపురి మండల కేంద్రంలో బుధవారం గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలను దోచుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసి పేరుతో నిధులను పక్కదారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. అంతకుముందు బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నలుమాసు వైకుంఠం, బండారు లక్ష్మణ్, మురళి, శ్రీనివాస్, లవన్, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం అసోసియేన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలంలోని మోడల్ స్కూల్ ఆవరణలో నెహ్రూ యువ కేంద్రం , శాతవాహన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ క్రీడాలు గురువారం నిర్వహించారు. ఈ క్రీడాలను పెగడ పల్లి మండల ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.భూమేష్ ,కళాశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డిలు క్రీడా పోటీలు ప్రారంభించారు.ఈ క్రీడా పోటీల్లో కబడ్డీలో పెగడపల్లి గ్రామానికి చెందిన జశ్వంత్ జట్టు ప్రథమ బహుమతి,ద్వితీయ బహు మతిగా నామాపూర్ గ్రామానికి చెందిన రాహుల్ జట్టు, వాలీబాల్లో పెగడపల్లి గ్రామానికి చెందిన వంశీ జట్టు ప్రథమ బహుమతిగా, కబడ్డీ మహిళలు ప్రథమ బహుమతి దోమలకుంట శ్రీజా జట్టు విజేతలుగా నిలి చారు. గెలుపొందిన జట్లకు ఎంపీడీవో శ్రీనివా సరెడ్డి బహుమ తులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలోవాలంటరీ వ గణేష్ , పిఈడి కళ్యాణ్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## బుగ్గారం మండల యూత్ అధ్యక్షుడిగా సిగిరి అంజిత్ కుమార్


బుగ్గారం ప్రభాత వార్త 5 డిసెంబర్:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా స్థానిక బుగ్గారం చెందిన సిగిరి అంజిత్ కుమార్ ఎన్నికయ్యా గత రెండు నెలల కిందట ఆన్లైన్ ద్వారా యూత్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి బుధవారం ఎన్నికల ఫలితాలు విడుదల సీక్రెట్ అంజిత్ కుమార్ గెలుపొందగా బుగ్గారం పట్టణ కుండలి వద్ద ఈరోజు కేక్ కట్ చేసి బాణచంచ పేల్చి నోరు తీపి చేసుకున్నారు శిగిరి అంజిత్ కుమార్ మాట్లాడుతూ నాకు యూత్ అధ్యక్ష పదవి ఇచ్చిన నా తోటి మిత్రులకు అందరికీ రుణపడి ఉంటాను అన్నారు నాకు మన ధైర్యం ఇచ్చిన మా ప్రభుత్వ విప్పు వడ్లు లక్ష్మి కుమార్ కి నేను రుణపడి ఉంటాను అన్నారు అంతే కాకుండా లక్ష్మణ్ కుమార్ అన్న చెప్పినట్టు ప్రజాసేవలో ఉంటానని అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్‌లో పలువురి ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



యూత్ కాంగ్రెస్‌కు జరిగిన ఎన్నికల్లో పలువురు వివిధ పదవులకు ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, పెద్దపల్లి అధ్యక్షులుగా బొంకూరి అవినాష్, రామగుండం నియోజక వర్గ యూత్ అధ్యక్షులుగా నజీముద్దీన్, కార్పొరేషన్ యూత్ అధ్యక్షులుగా కౌటం సతీష్, అంతర్గాం మండల యూత్ అధ్యక్షులుగా దొరిశెట్టి శ్యాంసుందర్, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షులుగా వాసుదేవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చకుర్తి రమేష్, నల్లాల జ్యోతి, అడప సాయి కిరణ్, నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులుగా ఒల్లపు సాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందించారు.

## తెలంగాణలో నిర్బంధ పాలన నుంచి విముక్తి కలిగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణలో నిరబంధ పాలన నుంచి విముక్తి కలిగించాలని బిఆర్ఎస్ రామగుండం కారొ ్రేషన్ పక్షాన పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహానికి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, ఆ ఉద్యమ దాటికి ప్రజల చేతుల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్, జెడ్సన్, కిరణ్‌జీ, రామరాజు, వడ్లకొండ మహేందర్, కోడి రామకృష్ణ, బుర్రి వెంకన్న, ఆవునూరి వెంకటేష్ తదితరులున్నారు.

## మెట్‌పల్లిలో మైనర్ బాలిక అదృశ్యం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాటశాలలో హాస్టల్ లో వుంటూ చదువుకుంటున్న మైనర్ బాలిక అదృశ్యమైనట్లు గురువారం బాలిక తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇబ్రహీంపట్నం మండలం లోని ఓ గ్రామానికి చెందిన బాలిక, పట్టణానికి చెందిన ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది.కాగా మధ్యాహ్నం భోజనం తర్వాత ఆమె స్నేహితులను కలిసి వస్తానని వెళ్లి తిరిగి రాలేదని.. పాఠశాల వార్డెన్ తల్లిదండ్రులకు విషయం తెలిపారు. ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్

కోరుట్ల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని దురాలోచనతో అబద్ధపు మోసపూరిత హామీలు ఇచ్చి సంవత్సరం పూర్తయిందని జిల్లా ప్రముఖులు వడ్డేపల్లి శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడి ఆరు అబద్ధాలు.. 66 మోసాలు, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాల పై బిజెపి ఛార్జ్ షీట్ విడుదల చేశారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది కానీ నమ్మి ఓటు వేసిన ప్రజల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు గ్యారెంటీల గారడితో తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోందన్నారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని, రైతులందరికీ 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. ప్రతి ఏటా రైతు భరోసా కింద రైతులు కౌలు రైతులకు ఎకరానికి ఇస్తామన్న 15 వేల రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు అనే అమలుకు నోచుకోలేదని, నిరుద్యోగులకు నెలకు 4 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందని ద్రాక్ష గానే మిగిలిందని, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం అమలు చేశామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బస్సులను తగ్గంచడంతో రద్దీ పెరిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, నాయకులు రాజేందర్, దొనకెల్ల నవీన్, కౌన్సిలర్లు పెండెం గణేష్, పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చింతపల్లి సాగర్, సీనియర్ నాయకులు ఇందూరు సత్యం, సిరిమల్ల ధనుంజయ్ లతోపాటు పలువురు బిజెపి నాయకులు పలు మండలాల ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కటుకం చంద్రశేఖర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



గత ఆగస్టు లో జరిగిన యూత్ కాంగ్రెస్ మెంబర్ షిప్ లో మరియు ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించి, ఈ ఎన్నికల ఫలితాలను బుధవారం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా సమీప అభ్యర్థి పెద్దిరెడ్డి శ్రీనాథ్ రెడ్డిపై 139 ఓట్లతో కటుకం చంద్రశేఖర్ గెలుపొందారు. తన విజయానికి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరం చంద్, టీపీసీసీ డేలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇంద్రాల హరీష్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా జోగన్ పల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల హరీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను పోటీలో ఉంచిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు. నాకు ఓటు వేసి గెలిపించిన కోరుట్ల మండలంలోని యువతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కోరుట్ల మండ లంలో కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే విజ్జన్న

పెద్దపల్లి ప్రభాతవార్త:



పెద్దపల్లి నుండి సుల్తానాబాద్ వెళ్తుండగా రంగంపల్లి రాజీవ్ రహదారి దారిలో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదం జరిగి రోడ్డుపై కింద పడిపోయి తలకు గాయాలు కావడంతో అటు వైపుగా వెళ్తున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయరమణ రావు ప్రమాదాన్ని చూసి వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశించారు.

## రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ భూమి చదును బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

-తహసిల్దార్ శ్రీనివాస్

చందుర్తి డిసెంబర్ 5 ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామ శివారులో తిరుమలలొద్ది ప్రాంతంలో 177 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిని చదును చేస్తుండగా రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి యంత్రాల వివరాలు సేకరించారు, అనుపురం గ్రామానికి చెందిన మధు అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు జెసిపి ని ఏర్పాటు చేసి భూమిని చదును చేస్తుండగా లచ్చి రెడ్డి అనే రైతు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు, విషయం తెలుసుకున్న ఆర్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకోవడంతో వాహనాలు పరారయ్యాయి, రెవిన్యూ అధికారుల విచాంణలో వేములవాడ గ్రామీణ మండలం అనుపురం గ్రామానికి చెందిన జెసిపి అని తెలిసింది, ఈ విషయమైన చందుర్తి తాహాసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా రామన్నపేట గ్రామంలో 177 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో భూమి చదును చేస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి పనులు నిలిపియడం జరిగిందన్నారు, ప్రభుత్వ భూమిని ఆనుకొని పట్టా భూమి ఉందని రైతు తెలిపాడని శుక్రవారం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## తరగతి గది నుంచే రేపటి శాస్త్రవేత్తలు


- రెయిన్‌బోలో సైన్స్ ఎక్స్‌పో

గోదావరిఖని, ప్రభాతవార్త.



తరగతి గది నుంచే రేపటి బావి భారత శాస్త్రవేత్తలుతయారవు తారని ఈశ్వర కృప వృద్ధాశ్రమం నిర్వహ కులు, సీనియర్ నాయ కులు పిటి.స్వామి అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో 2024ను గురువారం నిర్వహించారు. కరస్పాండెంట్ పిఎస్.అమరేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు, ఈశ్వర కృప వృద్ధాశ్రమం నిర్వహకులు పిటి.స్వామి హాజరై సైన్స్ ఎక్స్‌పోను రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 200 వరకు సైన్స్ ప్రదర్శనలు ఇచ్చారు. సైన్స్ ప్రదర్శనలను ఆయన పరిశీలిస్తూ, వాటి వివరాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దామెర శంకర్, మంథని సంపత్, వరుమణి వర్షిణి, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## అయ్యప్ప దేవాలయ ఉత్సవాలకు, అభివృద్ధి పనులకు విరాళాల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త:



ప్రతి పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించే సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవ అన్నదానానికి పట్టణానికి చెందిన గుండేటి నాగరాజు రాధ దంపతులు రూ. 25వేల 116 సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నామని, కన్యాదాతలుగా స్థానిక కంఠేశ్వర సేవా సమితి వారు వ్యవహరిస్తున్నారని, ఈ కళ్యాణంలో పాల్గొనే వారికి కుజ దోషాలు తొలగి పోతాయన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, సుబ్రహ్మణ్యస్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ప్రహారీ గోడ నిర్మాణానికీ ఆడెపు శంకర్‌భారత రూ. 51వేల 116, గట్ల ఆనంద్ భాగ్యలక్ష్మి, రూ. 21వేల 116, ఇట్యాల శంకర్ విజయలక్ష్మి రూ. 11వేల 116, వనపర్తి చంద్రంరమ్య దంపతులు రూ. 10వేల 116లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన, సహాయ కార్యదర్శులు తోట రాజు, కాసు క్రాంతి, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, గౌరవ సలహాదారులు మరి పెల్లి రవి గౌడ్, ఆడెపు శంకర్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ మృత్తిక దినోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని సంగెం, మోహనరావు పేట, అయిలాపూర్, పైడిమడుగు గ్రామాల్లోని రైతు వేదికల నందు ప్రపంచ మృత్తిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్యం నేలలో రకాలు నేలలో సేంద్రియ కర్బనం పెంచడం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సహజ వనరుల్లో నేల అతి ముఖ్యమైనది. సమస్త జీవరాశులు, మానవాళి మనుగడ ఈ నేలపైనే ఆధారపడివుంది. భూమి సారవంతంగా ఉన్నపుడే పంటలు బాగా పండుతాయని, తద్వారా వ్యవసాయం లాభసాటిగా మారి అన్నదాతలు ఆర్థిక పురోగతి సాధిస్తారు. రైతు బాగున్నాడంటే మిగిలిన అన్ని వర్గాలు అన్ని రంగాలు ప్రగతి పథంలో పయనిస్తాయి. నేల స్వభావాన్ని పరిరక్షించుకునే దిశగా 2013 నుంచి ఏటా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా నేలల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో నేల సంరక్షణ చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పలు కార్యక్రమాలను చేపడుతున్నామని, సేంద్రీకర్బణం భూమిలో తయారవడానికి కొన్ని వందల సంవత్సరాల కాలం పడుతుందని, వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టడం వలన నేలలో ఉన్న సేంద్రియ పదార్థం తగ్గిపోతుంది నేలకు ఉపయోగపడే సూక్ష్మజీవుల సంఖ్య నానాటికి తగ్గిపోవడం వల్ల భూములు చౌడు భూములుగా మారిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్, ఫామీన, శ్రీహరి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**
**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
నూక పెల్లి వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు నూకపల్లి డబల్ బెడ్ రూమ్ లలో జరుగుతున్న మోళిఖ సదుపాయముల పనులను గురువారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి డబుల్ బెడ్రూంలో నిర్మించిన (4560) గృహములలో 32 కోట్లతో జరుగుచున్న మోలిక వసతుల పనులు మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు నీటి సరఫరా, విద్యుత్శక్తి పనులు పరిశీలించారు. పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుచున్న మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్ల నిర్మాణము వేగవంతం చేసి జనవరి మొదటి వారం వరకు పూర్తి చేయవలెనని నిర్దేశించినారు నీటి సరఫరా ప్రతి బ్లాకు నీటి వసతి ఏర్పాట్లు ఎలాంటి లీకేజీలు లేకుండా అన్ని మరమ్మత్తులు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని నిర్దేశించి నారు. ప్యానెల్ బోర్డులు అన్ని విధములుగా పూర్తి (520) గృహములు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని ఆదేశించినారు. సెప్టిక్



ట్యాంకులు నిర్మాణంలో సీపేజ్ వాటర్ తీసివేస్తూ బ్యాలెన్స్ వాటర్ ట్యాంకులు పూర్తి చేయవలెనని ఈ ఈ పి ఆర్ ను ఆదేశించినారు ఇట్టి కార్య క్రమంలో ఆర్డిఓ మధుసూదన్, ఈఈ లు రెహమాన్, శేఖర్ రెడ్డి, డిప్యూటీ ఈ ఈ రాజేశ్వర్, మిళింద్, జలంధర్, తహశీల్దార్ రామ్మోహన్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు

# భూసంరక్షణ పద్ధతులపై రైతులకు రైతు వేదికలో అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



ప్రపంచ మృతిక దినోత్సవం వరల్డ్ సాయిల్ హెల్త్ డే సందర్భంగా డిసెంబర్ ఐదవ తేదీ గురువారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్ జిల్లాలోని అన్ని రైతు వేదికలో అనగా 71 రైతు వేదికలలో ఈ కార్యక్రమాన్ని ఒక్కొక్క రైతు వేదికలో 50 మంది రైతులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వరి కొయ్యకాలు కాల్చడం వల్ల జరిగే నష్టాలు దాని గురించి రైతు సోదరులు అందరికీ వివరించడం జరిగింది అదేవిధంగా మట్టి నమూనాలు సేకరించే విధానం దానిని ల్యాబ్ కు పంపించే విధానం అనాలసిస్ ఫలితాలను బట్టి ఏ భూమిలో ఏ మోతాదులో ఎరువులు వేసుకో వాలనే అనే విధానం రైతులకు వివరించడం జరిగింది భూమిని ఎలా సంరక్షించుకోవాలనే విషయంలో సేంద్రియ ఎరువుల వాడకం పచ్చి రొట్టె ఎరువులు బయో ఫెర్టిలైజర్స్ వంటి వాడకాల పైన రైతుల అందరికీ వివరించడం జరిగింది ఏదైనా సమస్యాత్మక నేల ఉన్న వాటిని ఎలా సరి చేసుకోవాలి అనే విషయాలను కూడా రైతులకు వివరించడం జరిగింది.

## సీఎం కప్ మండల స్థాయి సమీక్ష సమావేశం

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం ఎంపీడీవో ఆఫీస్ లో స్పెషల్ ఆఫీసర్ దేవా ప్రసాద్ గారి అధ్యక్షతన బుధవారం రోజు సీఎం కప్ మండల స్థాయి,గ్రామస్థాయి నిర్వహణ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 6 వ తేదీ, 7 వ తేదీలలో గ్రామస్థాయి సెలక్షన్స్ నిర్వహించాలని, 10, 11, 12 తేదీలలో మండల స్థాయి క్రీడలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఇందులో పాల్గొనాలనుకునేవారు డిసెంబర్ 6వ తేదీ సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేయాలని తెలియజేశారు. ఇందులో కబడ్డీ ఓపెన్ కేటగిరిలో మెన్ అండ్ ఉమెన్ లో జరుగుతుందని, కోకో ఓపెన్ కేటగిరిలో మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ ఉంటాయని, అదేవిధంగా వాలీబాల్ అండర్ 18 కేటగిరీలో మెన్ అండ్ ఉమెన్ లలో సెలక్షన్స్ ఉంటాయి అని తెలిపారు. అథ్లెటిక్స్ సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ట్రాయత్తులను కిడ్స్ జవాలిన్ త్రో జూనియర్ అండర్ 18 బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ 200 మీటర్ 400 మీటర్స్ 1500 మీటర్స్ 3000 మీటర్స్ జరుగుతాయని షాట్ పుట్ లాంగ్ జంప్ డిస్కస్త్రో జవాలిన్ త్రో ఆటలలో పాల్గొనాలనుకునేవారు ఆరో తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే పాల్గొంటారని తెలియజేశారు. వివరాలకు హెచ్ డి ఎఫ్ సెక్రెటరీ 9866991606,8008596998 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా తెలియజేశారు. మండల్ లెవెల్ ఆటలు నిర్వహించు స్థలం బీర్పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మార్వో ముంతాజ్బుద్దిన్, ఎంపీడీవో లచ్చాల్ , ఎస్సై కుమారస్వామి, ఎంఈఓ నాగభూషణం, హెచ్ఎం సత్యరాజ్, ఎస్ జి ఎఫ్ కన్వీనర్ పీడి లక్ష్మణ్, మరియు సీనియర్ ప్లేయర్ బోధస్ మహేందర్, పి ఈ టి లు మహేష్ సంధ్యారాణి నరేష్ చుక్కయ్య శ్రీనివాస్ సిఆర్పి బేర రవి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిది చెక్కు అందజేత

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన నాయ కులు కొత్తూరి తిరుపతి కి గురువారం రోజున సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 13 వేల రూపాయల విలువగల చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెంట కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు మండల నాయకులు పాల్గొన్నారు

## రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జలంధర్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఏలేటి జలంధర్ రెడ్డి 526 ఓట్లతో ఎన్నికయ్యారు. సెప్టెంబర్ లో జరిగిన ఎన్నికలు రిజల్ట్ బుధవారం రోజున సాయంత్రం విడుదలకాగా రాయికల్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా అబ్దుల్ మసూద్, జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్, మండల్ జనరల్ సెక్రటరీ మహేష్, సుధాకర్, ప్రవళిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీ షాకీర్,బొడ్డు గంగాధర్,అసెంబ్లీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా భాపుర రాజీవ్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బోధసు జలపతి, ఎన్నికయారు.

## ఎల్లాపి ఉద్యోగుల,పెన్షనర్ల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల టౌన్ డిసెంబర్ 5:
ఎల్లాపి ఉద్యోగుల,విశ్రాంత ఉద్యోగుల జిల్లా ఎన్నికలు గురువారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవం గా జరిగినట్లు ఎన్నికల అధికారి సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.గౌరవ అధ్యక్షుడుగా పూసాల ఆశోక్ రావు, గౌరవ సలహాదారు గా సాయిని లక్ష్మీ కాంతారావు,గౌరవ న్యాయ సలహాదారు గా వీరమల్ల మురళీ మనోహర్ రావు,జిల్లా అధ్యక్షుడుగా వేల్ములా ప్రకాష్ రావు,కార్యదర్శిగా కందునూరి రాజు,అసోసియేట్ అధ్యక్షుడుగా వి.ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షులుగా కోరుకంటి ప్రసాద్ రావు,గాదె నర్సింగా రావు,చందా కిషన్ రావు,కోశాధికారిగా నాయిని సంజీవ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి గా తుల సంజీవ రావు,సంయుక్త కార్యదర్శులుగా రాచకొండ నర్సింగా రావు,జాజా రవిందర్ రావు,తూము రామారావు,వి.శితే0దర్ రావు,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర కన్వేనర్ రాచకొండ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్నికల పరిశీలకులుగా తూము పృథ్వీదర్ రావు,మాదాసు మోహన్ రావులు వ్యవహరించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికయిన ప్రకాష్ రావును,కార్యవర్గ ప్రతినిధులను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర ,జిల్లా ఎల్లాపి ఉద్యోగ,పెన్షనర్ల సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.






## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణానికి చెందిన బోడుగం జలపతి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గురువారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి అంతక్రియలు పాల్గొన్నారు.వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్, డాక్టర్ తురగ రాజారెడ్డి,నాయకులు బాపురపు నర్సయ్య,ఎద్దండి భూమ రెడ్డి,దివాకర్ రెడ్డి,షకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,ఇంతియాజ్,తలారి రాజేష్, చింతలపల్లి గంగారెడ్డి,గుండేటి ఆనందం,మసూద్, అశోక్, నాగరాజు, రాజీవ్,శివ,రాజేష్,సంతోష్,హరీష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాల లో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై కాంపిటీషన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



డిసెంబర్ 05 జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల లో కమ్యూనికేషన్ స్కిల్స్ పై టీచర్స్ కోసం ప్రత్యేక క్విజ్ కాంపిటీషన్ గురువారం నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాలలో ఉన్న గ్రూప్స్ విధానాన్ని అనుసరించి, టీచర్స్ ను కింగ్స్, మొగల్స్, సీజర్స్, ప్యారోస్ అనే గ్రూప్స్ గా విభజించారు.ఒక్క నిమిషంలో ఎక్కువగా సెంటెన్సులు చెప్పడం ఈ పోటీ యొక్క ముఖ్యాంశం. టీచర్లు తమ దక్షతలను ప్రదర్శిస్తూ, గొప్ప కృషిని చేశారు. మొదటి స్థానం: మొగల్స్ గ్రూప్ సభ్యులు: కిరణ్ జ్యోతి , సాయి శృతి, సుజాత , రోజిన్ రెండవ స్థానం: ప్యారోస్ గ్రూప్ సభ్యులు: సాయి చందన , భార్గవి , ప్రణీత , అరుణ మూడవ స్థానం: సీజర్స్ గ్రూప్ సభ్యులు: ప్రదీప్, కృష్ణ ప్రసాద్, కీర్తి, వనిత నాలుగవ స్థానం: కింగ్స్ గ్రూప్ సభ్యులు: దీపిక, శ్వేత, మంగ, అర్చుఉత్తమ ప్రదర్శన: ఒక్క నిమిషంలో 49 సెంటెన్సులు చెప్పిన సాయి చందన ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కాంపిటీషన్‌లో తెలుగు టీచర్లు కూడా చక్కటి ప్రతిభను ప్రదర్శించారు. దీపిక,వనిత,సుజాత వంటి టీచర్లు అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ మరియు ప్రైమరీ ఇన్‌చార్జ్ స్వాతి , అకడమిక్ కో ఆర్డినేటర్ మమత లు అందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా టీచర్ల కమ్యూనికేషన్ స్కిల్స్ ని మెరుగుపరచడం, వాళ్లలో సృజనాత్మకత పెంపొందించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు.

## ప్రపంచ మృత్తిక (నేల)దినోత్సవం కార్యక్రమం

ప్రభాతవార్త బీర్పూర్:
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రైతు వేదికలో కొల్వాయి మంగేల క్లస్టర్ వ్యవసాయ అధికారులు, ఏఎంసి డైరెక్టర్ ఏనుగు జోగి రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక (నేల)దినోత్సవ కార్యక్రమ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నేలను ఎలా సంరక్షించుకోవాలని, నేలను రసాయనాలతో కలుషితం చేయకుండా సేంద్రియ ఎరువులు వాడాలని పంట మార్పిడి చేసుకోవాలని పొయ్య కాళ్ల తగలబెట్టకుండా కలియదున్నాలని పంటలకు చీడ పీడలు రాకుండా సరైన సమయంలో తగిన సలహాలతో జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో రాజ్ కుమార్, మండల క్లస్టర్ ఏఈఓ అయ్యోరి వినోద్, కొల్వాయి క్లస్టర్ ఏ.ఈ.ఓ శిరీష, బీర్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ ఉరాడి కొమురెల్లి మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే లో జపాన్ బ్రౌన్ బెల్ట్ సాధించిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ జపాన్ కరాటే బ్రౌన్ బెల్ట్ కు

జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల నుండి జపాన్ బ్రౌన్ బెల్ట్ పరీక్షకు ఎంపికైన మెట్ పల్లి మండలం కేంద్రానికి చెందిన 9 మంది కరాటే విద్యార్థులకు గురువారం నాడు జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు, ప్రధాన పరీక్షా నిర్వకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించినా బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులు బి. శ్రీదీప్య, ఎస్. హర్శిని, వి. శ్రీకృప, బి. రోహిత్, వి. శ్రీనిధి, ఏ. కృతిక్, జి. శ్రికేష్, బి. చైతన్య బి. హిరణ్య, లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ప్రశంసా పత్రాలు, బెల్టులు, పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు వంశీనాయుడు, నవీన్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణం లో సుజిత్ రావు నివాసం లో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు అమ్ముల రాహుల్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యండి సల్మాన్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్,మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కుంటాల వికాస్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ గార్లను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఘనంగా సన్మానం చేసి అభినందించారు అనంతరం వారు మాట్లాడుతు గెలుపొందిన అభ్యర్థులకు రానున్న రోజుల్లో స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర



కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కూన రాకేష్, కొమ్ముల చిన్నారెడ్డి, మైస లక్ష్మి, దామెర రాజశేఖర్ రెడ్డి,ఇప్పపల్లి గణేష్, మామిడి రాజశేఖర్ రెడ్డి,గోపిడి నరేష్,సాల్ల సునీల్,మహమ్మద్ రహీమ్ పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తపై అవగాహన

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రజా పాలన విజయో త్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని 10, 19,20,వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా 20వ వార్డులో రోడ్డుపై వేసిన చెట్ల కొమ్మలను శుభ్రం చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. తడి చెత్త, పొడి చెత్త ,హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పిస్తూ.. తడి,పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి ఇవ్వాలని,అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్తను మురికి కాలువల్లో, రోడ్లపై వెయ్యవద్దని ,ఈ విషయం చుట్టుపక్కల వారికి సైతం తెలియజేయాలని,చెత్తను మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ,ముజీబ్ ,నిజాం, అశోక్ ,నరేష్, నరసయ్య, పారిశుధ్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మార్మోగిన శరణు ఘోష

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, ఎర్దండి గ్రామంలో గురువారం శరణు ఘోష మధ్య అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కన్నే స్వాములు గడ్డం పురుషోత్తం, అవుట్ల నర్సయ్య లు అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించి ఇంట్లో గురుస్వామి సౌడల వినోద్ కరకమలములచే గణపతి, సుబ్రహ్మణ్యం, కలుష, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు, అయ్యప్ప స్వామి అష్టోత్తరం స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట స్వాములంతా కలిసి ఆడారు, అలాగే గురు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పల్లే రమేష్, శ్రీ సాయి శ్రీనివాస అసుపత్రి నిర్వహకులు అవుట్ల లక్ష్మణ్, నాచుపల్లి రాజుమార్, పియల్ రెడ్డి, ఒడ్డం శ్రీను, వేముల గంగారెడ్డి, మంతే మహేంధర్, సురకంటీ లింగారెడ్డి, తిరుపతి, జోగయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రణయ్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



కొమిరెడ్డి కరం చంద్ అత్యంత సన్నిహితుడు పెంట ప్రణయ్ తేజ కోరుట్ల నియోజకవర్గా అధ్యక్షుడిగా గెలుపొందారు ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బరిలో దిగిన అభ్యర్థుల మధ్య హోరాహోరీగా జరిగిన పోటీలో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెంట ప్రణయ్ ఘనవిజయం సాధించారు. నియోజకవర్గంలో నువ్వా నేనా అన్నట్లు జరిగిన రసవత్తర పోరులో తన సమీప ప్రత్యర్థి పై 632 ఓట్ల ఆదిక్యంతో పెంట ప్రణయ్ తేజ గెలుపొందారు. ఈ సందర్భంగా గురువారం మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో పెంట ప్రణయ్ మాట్లాడారు. తనను అత్యధిక ఓట్లతో గెలిపించిన ఓటరు మహాశయులకు అలాగే తనను ప్రోత్సహించి తన విజయానికి కృషి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవాళికి వ్యవసాయమే ఆధారం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మానవాళి మనుగాడకు అతి కీలకమైనది వ్యవసాయమేనని ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంతో పాటు గోధుర్, వర్షకొండ, వేముల కుర్తి గ్రామాల్లోని రైతు వేదికలలో గురువారం ప్రపంచ సృత్తిక నేల దినోత్సవం సందర్భంగా రైతులకు ఆయా ప్రాంతాల్లో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన అపారమైన వనరులలో నేల ముఖ్యమైనదని వివరించారు. అధిక దిగుబడుల కోసం ఎక్కువ రసాయనమైన ఎరువులు వాడి భూమి సారాన్ని దెబ్బతీస్తున్నాయని వివరించారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో పంట దిగుబడిని పెంపొందించుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించి వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు బి వినోద్, జె సాగర్, కే ప్రవళిక, సవిత, యామపూర్ సొసైటీ చైర్మన్ అంకతి రాజన్న, శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ గుమ్ముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.







# డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం , “యాంటీ డ్రగ్స్ కమిటీ విభాగం“ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ రావులపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మాదకద్రవ్యాల వినియోగ నివారణపై తెలంగాణ ఎన్ ఏ బి వారు రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యగా చాప కింద నీరుల మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని ఇందులో ముఖ్యంగా విద్యార్థులుగా ఉన్న యువత బలి అవుతున్నారని కనుక డ్రగ్స్ విద్యార్థులకు చేరుతున్న మార్గాలు, వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయడం, డ్రగ్స్ కు దూరంగా ఉండే మార్గాలను విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం ఇవ్వాలనుకుంటే టోల్ ఫ్రీ నెం. 1908 కు కాల్ చేయాలని కోరారు. అనంతరం అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి గోవిందుల వెంకటేష్ సీనియర్ అధ్యాపకులు చెప్పు సి హెచ్ . శ్రీనివాస్, బి . శ్రీనివాస్, జగపతి,నర్సయ్య,, రాజేశ్వం రావు,ప్రతిభ, మంజుల,సుదర్శన్,వెంకటేష్, స్వర్ణలత, జాకీర్, అమీనా, ఫాతిమా, జమున, జ్ఞానేశ్వర్, భార్గవి,నాగేశ్వర్, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మాదిగల మహా ర్యాలీ

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల మాదిగ ఉపకులాల సభ్యులు దాదాపు 2000 మందితో కలిసి వెంకటేశ్వర ఆలయం నుండి ఎంఆర్ఓ ఆఫీస్ వరకు గురువారం ర్యాలీగా వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాలని ఇప్పటికీ మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరిగిందని ఉమ్మడి రిజర్వేషన్ వల్ల ఒకే వర్గం రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారు కావున రిజర్వేషన్ వర్గీకరణ ఒకటే మాదిగలకు న్యాయం చేయగలరని ఇట్టి విషయాన్ని ఎమ్మార్వో గారి ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు పెంటపర్తి అశోక్ ఎర్ర రమేష్ మోతే రమేష్ లింగంపల్లి సంజీవ్ బంగారు దీపక్ జన్నారపు శంకర్ చిట్యాల వినోద్ ఎర్ర శంకర్ సిద్ధ బాలరాజ్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ సుద్దాల నాగరాజ్ నిగరవి కడకుంట్ల సాయన్న డప్పుల నరసయ్య నూతపల్లి దామోదర్ గంధాల శివప్రసాద్ వంతడుపుల గంగాధర్ మరియు అన్ని గ్రామాల మాదిగ కుల సంఘాల పెద్దమనుషులు మహిళలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికైన సభ్యులకు సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కొడి మ్యాల దీపక్ రాజ్ , ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఎన్నికైన నల్లూరి సాగర్ ను కోరుట్ల నియోజకవర్గ టిపిసిసి డెలి గేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ గెలుపొందిన వారిని ఘనంగా శాలువా తో సత్కరించారు. జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ ఇబ్రహీంపట్నం మండల ఫిషర్ మెన్ అధ్యక్షులు మగ్గిడి నంద కిషోర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైండ్ల శ్రీకాంత్, సల్ల సునీల్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:
ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మహిళలకు ఉచిత బస్, ఉచిత 200 యూనిట్ల విద్యుత్, ఆరోగ్యశ్రీ పెంపు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రులందరూ హామీలను నెరవేర్చడంలో పనిచేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు కుప్పగా రాష్ట్రాన్ని మార్చిందని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేకున్నా ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వం అందిస్తు దన్నారు వ్యవసాయం దండగ కాదని పండగ అని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులకు 25 లక్షల 65 వేల కుటుంబాలకు రైతు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిపోయి రాష్ట్రాన్ని దోపిడీ వ్యవస్థగా మార్చుకొని అందిన కాడికి దాచుకోవడం జరిగిందనారు. ఒక ప్రభుత్వం సంబరాల పేరిట సంబంధించిన వ్యక్తులకు అడ్వర్టైజ్మెంట్లను అందజేసింది అన్నారు. గత ప్రభుత్వం లో కేసీఆర్ కుటుంబంలోని ఉద్యోగం రావడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంలోపు 50 వేల ఉద్యోగాలను నియామక పత్రాలు అందజేసి వేతనాలను అందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు కామని వనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, మడుపు శ్రీదేవి నాయకులు తదితరులు పాల్గొన్నారు




## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధిజిల్లా ఫిషరీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

తంగళ్ళపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండే పెల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆసాని మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా చెన్నమనేని ప్రశాంత్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ), ఫిషరీష్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు ధర్మారెడ్డి చందు, పాతూరు సురేందర్, ఆసాని దేవి రెడ్డి, సల్లూరి వెంకటి, బోనాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపల్లి గడ్డమీద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి ఒకటికి నాలుగు సార్లు ఉద్యమకారుల పోరాట ఫలితంగా అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని చెప్పడం ఉద్యమకారుల అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ త్వరలో ఉద్యమకారుల ఆశయాలు నెరవేరుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు 250 గజాల స్థలం పెన్షన్ చేస్తారని భావిస్తున్నాం మన ఆశయాలు నెరవేరుస్తారని మన పెద్దపల్లి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పులిబిడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ వాళ్ల నాయకత్వంలో ఉద్యమకారుల ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పలకల నరసింహారెడ్డి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి వంగ రవీందర్ మేకల శ్రీనివాస్ మాచర్ల రవీందర్ గౌడ్ జాన్, తుల రవీందర్ రెడ్డి పలకల కరుణాకర్ రెడ్డి పిట్టల తిరుపతి ఉడత రాజయ్య అరెల్లి కుమార్ మర్దూరి బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

చందుర్తి డిసెంబర్ 5 ప్రభాతవార్త:
చందుర్తి మండలం మల్యా లగ్రామానికి చెందిన చింతం బాలమల్లు అలియాస్ బాలమల్లయ్య(42) అనే రైతు అనారోగ్య సమస్యలను భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహ త్యచేసుకున్నట్లు చందుర్తి పోలీసులు తెలిపారు. .మల్యాల గ్రామానికి చెంది నబాలమల్లు ఈ నెల 2వ తేదిన ఇంట్లో ఉన్న పురుగు లమందు సేవించగా, కరీంగనర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు,

## చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాలు ఎన్నిక

చందుర్తి డిసెంబర్ 5 ప్రభాతవార్త



చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన సంతపురి బాలు 1539 ఓట్లను కైవసం చేసుకొని విజయం సాధించాడు,.గత రెండు నెలల క్రితం జరిగిన ఆన్లైన్ ఎన్నికల్లో ప్రత్యర్థి ఆదిత్య 502 వచ్చాయి, దీంతో సంతపురి బాలు 1027 ఓట్ల మెజారిటీ గెలుపొందినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు.. సంతపురి బాలు భారీ మెజారిటీతో గెలుపొందడంతో ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా సంతపురి బాలు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ముందుకు సాగుతామన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాలు అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.

## ఉరి వేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

బోయినిపల్లి, ప్రభాతవార్త:
ఉరి వేసుకొని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన గంగిపల్లి మల్లయ్య (85) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 4 తేదిన ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం ఒంటి గంటకు ఉరివేసుకొని చనిపోయాడని మృతుని కొడుకు గంగిపల్లి రాజేశం తెలిపారు. ఆయన ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని బోయినిపల్లి ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్ గ్యారంటీల గారడీలో "6 అబద్దాలు - 66 మోసాలు "

బోయినిపల్లి, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు 6 గ్యారంటీలలో 66 మోసాలు చేసి, సంవత్సరం అయిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆరోపించారు. బోయినిపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, తులం బంగారం, రైతులకు 15000 రూపాయలు, రైతు భరోసా, కౌలు రైతులకు 15000 రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు, ప్రజలకు 4000 వృద్ధాప్య పింఛన్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రేషన్ కార్డులు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి, ఇస్తానని మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు మారం ఉపేందర్, ఓబీసీ మోర్చా మాజీ మండల అధ్యక్షులు సారంపల్లి రాజు, బీజేపీ నాయకులు గంగిపెల్లి స్వామికుమార్, కళ్యాణం అనిల్, తుమ్మనపల్లి కిరణ్, సవనపెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు. కారులు పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీన బీసీ కమిషన్ పర్యట న

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:
ఈ నెల 7వ తేదీ శనివారం ప్రత్యేక బీసీ కమిషన్ పర్యటన కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం, వాటి స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణమైన అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ఒక ప్రత్యేక బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో కమిషన్, గౌరవ సభ్యులు ఈ నెల 7వ తేదీ తేదీ శనివారం 10.30 నిమిషాలు, 2.00 వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రజా అభిప్రాయము సేకరిస్తారని తెలిపారు. రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు తెలుగు , ఇంగ్లీష్ భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల చైర్మన్, డెడికేటెడ్ కమిషన్ వారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మాజిద్ ఖాన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం యువజన కాంగ్రెస్ కి జరిగిన ఎన్నికల్లో సిరిసిల్ల కి చెందిన మాజిద్ ఖాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే అత్యధిక ఓట్లతో (22,020) భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా మాజిద్ మాట్లాడుతూ తన మీద నమ్మకం తో గెలిపించిన రాష్ట్ర యువత కి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. 2008 లో రాజకీయ జీవితంలో వివిధ హోదాలలో జిల్లా కార్యదర్శిగా, సిరిసిల్ల అధ్యక్షునిగా, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సిరిసిల్ల అధ్యక్షునిగా, 2021 22 మధ్య రాష్ట్ర కార్యదర్శిగా 202224 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేయడం జరిగిందన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ, తనతో పాటు గెలిచిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి

**-సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవునూరి దయాకర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరి దయాకర్ అన్నారు. గురువారం సిరిసిల్ల అడాక్ కమిటీ సభ్యులు తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 24,26,27,28 వార్డులలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ మాట్లాడుతూ 22 సంవత్సరాల నుండి అధికారంలో లేకపోయినా ప్రజల నుండి తెలుగుదేశం పార్టీకి ఆదరణ తగ్గలేదని రానున్న రోజుల్లో తప్పకుండా అధికారంలోకి వచ్చిప్రజలకి సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ అందిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల భీమా వస్తుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన, ఎన్టీఆర్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యను అందించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు లక్ష్మీనారాయణ, మ్యాన వెంకటేశం, బింగి వెంకటేశం, గజ్జె అశోక్, మనోహర్ తదితరులు ఉన్నారు

# అల్ఫోర్స్ లో శతచండీ మహాయాగం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

అమ్మ వారి ఆరాధన వలన అష్టఐశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని, శాంతియుతమైన జీవితాన్ని కొనసాగిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు..గురువారం రుత్వికులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నుండి రుత్వికుల వేద పఠనంచే వైభవోపేతంగా శోభాయమానంగా నిర్వహింపబడే శతచండీ మహాయాగం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపాకటాక్షములతో అల్ఫోర్స్ చండీమాతను చాలా గొప్పగా ఆరాధించడం జరుగుతుందని తెలిపారు..శుక్రవారం నుంచి ఆదివారం వరకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఘనంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ డా గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అన్నారు..ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వంజీ మహారాజ్ విచ్చేస్తరని చెప్పారు.మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉ8:30ని ల నుండి మ12:30ని ల వరకు అదేవిధంగా సాయంత్రం 4 గం ల వరకు వైదిక కార్యక్రమములు జరుగుతాయన్నారు.. ప్రతిరోజు అమ్మవారి తీర్థప్రసాదాలు వితరణ చేయబడుతయని చెప్పారు. భగవత్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు



# పుష్ప 2 సంబరాలు ..

తిమ్మాపూర్, ప్రభాత వార్త,




పుష్ప. 2 విడుదల సందర్భంగా కరీంనగర్ జిల్లా అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు అంజి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తిమ్మాపూర్ మండలం మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు హాజరై మమత థియేటర్ లో కేక్ కట్ చేసి అభిమానుల కేరింతల మధ్య సంబరాలు నిర్వహించారు. ఈ చిత్రం అన్ని కేంద్రాల్లో విజవంతం గా కలెక్షన్స్ రికార్డ్ సృష్టించాలని అన్నారు. పొట్ట శ్రీనివాస్ యాదవ్, గుంటి మధుకర్, నిస్సార్, సందీప్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ విద్యార్థి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

ప్రపంచంలో వాలీబాల్ క్రీడకు ప్రత్యేకత ఉందని, విశ్వఖ్యాతిని పొందవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనడానికి అవకాశాలు కల్పిస్తూ, చేయూతనిస్తున్నామని చెప్పారు. అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి ఇష్టమైన క్రీడలో నైపుణ్యం వచ్చే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో నిర్వహింపబడినటువంటి అర్హత పోటీలలో పట్టు సాధించి ఇటీవల కాలంలో మెదక్ జిల్లాలో



నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి డి. అక్షిత్ రెడ్డి 8వ తరగతి, అండర్ 14 బాలుర విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా డిసెంబర్ 6న ఉత్తరప్రదేశ్ లో నిర్వహించే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపి కావడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.విజేతను అభినందిస్తూ పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయస్థాయిలోను చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంకి కృతజ్ఞతలు వైస్ ఛాన్సలర్

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త:

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో లా కాలేజీ,ఇంజనీరింగ్



కళాశాల ఏర్పాటు చేయడానికి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను, గురువారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు... వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు తీసుకున్న అనతి కాలంలోనే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్ననీ ఆయన వెల్లడించారు..శాతవాహన యూనివర్సిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు చర్యలను తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు వైస్ ఛాన్సలర్ తెలియజేశారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరికి కృషి చేస్తా

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి అన్నారు...గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని తెలిపారు.. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ చెప్పారు.వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయంలో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని, వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానన్నారు.. ఎమ్మెల్సీ గా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి, వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు.. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుకు కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు.



# మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ షారుక్ ఎన్నిక

శంకరపట్నం ప్రభాతవార్త

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ షారుక్ మానకొండూర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడిగా తాడికల్ గ్రామానికి చెందిన ఆడెపు అజయ్ మండల యువజన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మాజీ జెడ్పీటీసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వారికి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాంపల్లి తిరుపతి కేశపట్నం గ్రామ అధ్యక్షుడు సదానందం గుర్రం వీరయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువ వికాసం....అబద్ధాల ప్రచారం...

## బిఆర్ ఎస్ నోటిఫికేషన్లను వాడుకుంటున్న కాంగ్రెస్.

## బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సుదగోని సదయ్య గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

యువ వికాసం పేరు తో కాంగ్రెస్ అబద్ధాల ప్రచారం చేస్తుందని బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సుదగోని సదయ్య గౌడ్ ధ్వజమెత్తారు. బుధవారం పెద్దపల్లి లో ఏర్పాటు చేసిన యు వ వికాసం గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్స్ తప్ప కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరవాత ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణా ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా



మాట్లాడటం విడ్డురంగా ఉందని, గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ స్ ను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకున్నా యువ వికాసం పేరుతో 50,వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వానికి నిజంగా ఉద్యోగాల పట్ల చిత్త శుద్ధి ఉంటే సంవత్సరంలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో ప్రజాముకంగా తెలియజేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2000 వేల ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం హాస్యంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే...

తిమ్మాపూర్, ప్రభాత వార్త

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి గ్రామానికి చెందిన కర్ర మణికంఠ నూతనంగా



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కర్ర మణికంఠను శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ ,పొలంపల్లి మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్, పోలు రమేష్ ,గోగురి నరసింహా రెడ్డి, రాము ,ఆశిక్ పాషా రెడ్డిగాని రాజు, నాగరాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు...

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

## మానకొండూరులో బిజెపి పోరుబాట కార్యక్రమం..

మానకొండూర్,ప్రభాతవార్త:

అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల గారడి చేసిందని, ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పాలన పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో పల్లె మీద బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను నిరసిస్తూ బిజెపి పోరుబాట కార్యక్రమం చేపట్టారు. హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా, రూ. 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..? 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకా, ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా..? నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..? రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా.. ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రశ్నించారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీలిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూరు మండల అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మానకొండూరు మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, గన్నేరువరం మండల అధ్యక్షుడు నగులూరు శంకర్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దొంగల రాములు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ మహిళా కళాశాలలో అంతర్జాతీయ లియో దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ ,పీజీ కళాశాలలో 67వ అంతర్జాతీయ లియో దినోత్సవం వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ కోదండరాం హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. లియో ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.. 150 దేశాల్లో వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవలకు లియో క్లబ్ అందిస్తున్న విశేషాలను ఆయన ప్రస్తావించారు. లియో క్లబ్ సభ్యుల కృషిని ప్రశంసిస్తూ, వారు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడమే కాకుండా సమాజానికి సేవ చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన లయన్ వీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,సామాజిక బాధ్యతను, విద్యార్థుల్లోని ప్రతిభను ప్రపంచానికి తెలియజేసేలా ఆల్ఫోర్స్ లియో క్లబ్ కార్యక్రమాలని రూపొందిస్తున్నట్లుగా తెలిపారు. భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టేలా లియో క్లబ్ సభ్యులను ప్రోత్సహించారు. ప్రత్యేక అతిథులుగా లయన్ కెప్టెన్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి (లియో అడ్వైజర్) లియో క్లబ్ యొక్క భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. లియో సభ్యుల దృఢసంకల్పం సమాజానికి గొప్ప మార్పు తీసుకువస్తుందని వారు తెలిపారు. లయన్ కె నవీన్ (డిస్ట్రిక్ట్ లియో కోఆర్డినేటర్), మిస్ ముస్కాన్ ఫాతిమా (డిస్ట్రిక్ట్ మల్టిపుల్ ప్రెసిడెంట్), మిస్ నాగలక్ష్మి (డిస్ట్రిక్ట్ లియో ప్రెసిడెంట్), మిస్ .కనక్ ముందడ (ఆల్ఫోర్స్ శాతవాహన లియో ప్రెసిడెంట్),లియో క్లబ్ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా లియో ప్రణవి శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.




# మానకొండూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీష్ మానకొండూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎన్నికైనట్లు గురువారం తెలిపారు. నా నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మండల నాయకులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్ వార్త

# మహిళా పోలీస్ స్టేషన్ ని సందర్శించిన ప్రొబేషనరీ ఐపీఎస్

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

పోలీస్ శాఖలోని పలు విభాగాల్లో ఆరు నెలల పాటు శిక్షణ పొందేందుకు కరీంనగర్ కమీషనరేట్ కు ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి






ను కేటాయించారు. శిక్షణలో భాగంగా గురువారం ప్రొబేషనరీ ఆమె, కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ను,షీటీం కార్యాలయాన్ని సందర్శించారు. స్టేషన్ లోని పలు విభాగాల పని తీరును తెలుసుకున్నారు. కేసుల నమోదు, కౌన్సిలింగ్, పలు రికార్డులను పరిశీలించారు. షీటీంల విధులు, వాటి పనితీరు, మహిళల భద్రత , ఆడవారిని వేదించే ఆకతాయిలను పట్టుకోవడం , హాట్ స్పాట్ ల గుర్తింపు, మహిళల, విద్యార్థినుల భద్రతకు షీటీంలు నిర్వహించే అవగాహనా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం సెయింట్ జాన్స్ పాఠశాలలో "షీ టీం" ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్ లోని స్థానికంగా గల షీ టీం ల హాట్ స్పాట్ లను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీసు స్టేషన్, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు ఏఎస్సై విజయమణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన..

. మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈషా వాలంటరీలు విద్యార్థులకు మట్టి యొక్క ప్రాముఖ్యత గురించి, సేవ్ సోయిల్‌ఖి (మట్టి రక్షణ) పట్ల ఉన్న బాధ్యతను వివరించారు. అనంతరం విద్యార్థుల చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇషా ఫౌండేషన్ వాలంటీర్లు శ్రవణ్ జక్కని, మధుకృష్ణ, శ్రీతేజ, ప్రణయ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, రవీందర్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టుపై భగ్గుమన్న హుజురాబాద్

జమ్మికుంట/హుజురాబాద్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నియంతపాలన నడుస్తుందని, పౌరుల ప్రాథమిక హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తుందని దానికి నిదర్శనం, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జగదీష్ రెడ్డిలతో పాటు టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను అక్రమంగా హైద్రాబాద్‌లో అరెస్టులు చేయడంతో, ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గం భగ్గుమంది. శాసనసభ్యుని ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, పోలీస్ ఉన్నతాధికారుల అనుమతితో జుబ్లిహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, అక్కడ పోలీసులు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా అతనిపై తప్పుడు కేసులు బనాయించి, అరెస్టులు చేయడాన్ని గురువారం హుజురాబాద్, జమ్మికుంట, వీ ణవంక, ఇల్లదకుంట, కమలాప ూర్ మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసనలు నియె ాజకవర్గంలో ఒక్కసారిగా భగ్గుమ న్నాయి. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, తక్కల్లపల్లి సత్యనాయరావులు విలేకరుల సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు తీవ్రంగా ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఇచ్చిన ఆరు హామీలను నేరవేర్చకపోగా, యడాది పాలనలో వారు చేసిన తప్పిదాలను ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాళ్ల గొంతుకైలన హరీష్‌రావు, కౌశిక్ రెడ్డిలను అరెస్టులు చేయడం వారి నియంతృత్వ పరిపాలనకు నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతను.. పూటకోతీరు మాటను.. తప్పులను, ఒప్పులుగా ప్రజలకు చెప్పిందే పలుమార్లు చెప్పి ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారని బిఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో.. మూసి ప్రక్షాళన పేరుతూ వేలాది కోట్ల రూపాయలు ఢిల్లీకి బ్యాగులు మోస్తూ, పదవులను కాపాడుకుంటున్నారని బండ శ్రీనివాస్ తీవ్రంగా అరోపించారు.




# ఏం సాధించారని ఈ విజయోత్సవాలు.

## -- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏం సాధించిందని ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు.. గురువారం బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ లో ర్యాలీ నిర్వహించింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజా పాలన ఫెయిలయిందని అన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు, సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా, 80 వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా, 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకా అని ప్రశ్నించారు. ఆడ బిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకా, నిరుద్యోగులకు భృతి రూ. 4016 ఇవ్వనందుకా, రైతు భరోసా ఎగ్గొట్టినందుకా, రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకా, పేదలకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వనందుకా అని అన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి, రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను నిలువునా మోసం చేసిందని అన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి కొంత మందికే రుణమాఫీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో కన్వీనర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, శోభన్ బాబు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, గంగిశెట్టి రాజు, జీడి మల్లేష్, సంపెల్లి సంపత్ రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, వినయ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రమశిక్షణతో మెదలాలి

## -- ఎస్ఐ వినోద్ కుమార్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




యువత చదువుకునే సమయంలో క్రమ శిక్షణతో మెదలాలని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషకులతో సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ వి. అంజనేయ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తులో ఇంటర్మీడియట్ ఒక ముఖ్యమైన ఘట్టమని అన్నారు. ఈ సమయంలో యువత ఆలోచనలు పక్కదారి పడితే భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. స్నేహితులు సమాజం, టీవి, ఇతర అంశాల ప్రభావం యువతి, యువకులపై పడుతుందని, దానిని ఎదుర్కొన్నప్పుడే దురలవాట్లకు దూరంగా ఉండగలుగుతారని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం ను పెంచడం, విద్యార్థుల ఉత్తీర్ణత సాధించడం, డ్రాప్ ఔట్ విద్యార్థులను గుర్తించి వారికి చక్కని మార్గదర్శకాలు ఇచ్చి కళాశాలకు వచ్చే విధముగా సూచనలు, చరవాణి వాడకం కలిగే దుష్పరిణామాలు, కళాశాలలో చేపట్టే సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, ఎన్ఎస్ఎస్, స్టడీ అవర్స్, క్రమశిక్షణ అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, తులసి దాసు, బండి రాజశేఖర్, వాసుదేవా రావు, మల్లారెడ్డి, వార్డెన్ సుమన్, రాజేశ్వరి, పద్మ, శ్రీమతి, వసంత, చంద్రశేఖర్, సయ్యద్ అజీమ్, బుచ్చయ్య, రమేష్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

## -- డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వావిలాల, ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు, ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత, కుట్టులేని (ఎన్ఎస్‌వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్ల అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరంగా చెప్పారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం కుమార్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్ సదానందం, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటాలి

## -- ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం తమ సత్తా చాటాలని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ ంలో జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని చిరుత పరిణీత ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 8 నుండి మధ్యప్రదేశ్ లోని మాండుసర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున మంచి పేరు రాష్ట్రానికి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

## -- హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

కమలాపూర్, ప్రభాత వార్త:





ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం జిల్లా కమలాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాల్లను ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ పి.డి శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీలు, హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**- ఈనెల 6, 7, 8 లలో నియోజకవర్గాలలో ర్యాలీలు నిరసన కార్యక్రమాలు**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి**

పెద్దపల్లి ప్రభాతవార్త:



గ్యారంటీలోహామీలు గారడీతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిన హామీలపై తెలంగాణ గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకి తెలియజేయాలని ఉద్దేశంతో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నాయకులతో కలిసి చార్జి షీట్ ను విడుదల చేశారు . ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్థిక సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్ళికి తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. కౌలు రైతులకు ఎకరానికి15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు సాయం ఏమైందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో 2 లక్షల నియామకాలు ఏమయ్యాయని, యువవికాసంలో భాగంగా విద్యార్థులకు 5 లక్షల భరోసా విద్యా కార్డులు ఏమయ్యాయని, ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షల సహాయం ఏమయ్యాయని ప్రశ్నించారు. అంబెడ్కర్ అభయ హస్తం కింద ఎస్సి, ఎస్టీ లకు 12 లక్షల ఆర్థిక సహాయం ఏమైందని సునీల్ రెడ్డి ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడ్ మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏమైందని, పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ రుడా కాదు పుడా కావాలని, పెద్దపల్లి లో అసెంబ్లీ, పార్లమెంట్ కేంద్రం కాబట్టి పోలీస్ కమిషనరేట్, మెడికల్ కాలేజ్ కావాలని, మొన్నటికి మొన్న పెద్దపల్లి జిల్లా పాలకుల అసమర్థత వల్ల జిల్లాకి రావాల్సిన క్యాన్సర్ ఆసుపత్రి మంచిర్యాల జిల్లాకి తరలి పోయిందని వాటన్నిటినీ సాధించి తీరుతామని తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై ఈనెల 6, 7, 8 తేదీల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు నిరసన కార్యక్రమాలు చేపడతామని సునీల్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో యాత్ర ప్రముఖ్ కాసిపేట శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, సోమరపు లావణ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి రవీందర్, మేకల శ్రీనివాస్, కావటి రాజగోపాల్, అమరవది రామన్న, ఉప్పు కిరణ్, వొల్లె తిరుపతి, మత్సగిరి రాము, అజయ్ జంగపల్లి తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర స్థాయి కంఠస్థ పోటీలకు గాయత్రి విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన చైర్మన్ అల్లంకి శ్రీనివాస్**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



గీతా జయంతి సందర్భంగా పురస్కరించుకొని గీతా ప్రచార సమితి, ఆధ్వర్యంలో గోదావరిఖని లో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు పాల్గొని తమ అద్భుతమైన గాత్రంతో శ్లోకాలను పాడి ఆలపించి ఉన్నత వర్గం విభాగం లో 9 వ తరగతి పూరెళ్ళ హన్విత ప్రథమ బహుమతి, చంద్రకారి లయవర్ధిని కన్సోలేషన్ బహుమతి, మాధ్యమిక విభాగంలో 7 వ తరగతి విద్యార్థి కొమురవెల్లి కార్తిక్ ప్రథమ బహుమతి, శిశు వర్గం విభాగంలో 2 వ తరగతి విద్యార్థిని పెద్దపల్లి శ్రీనా హారిణి తృతీయ బహుమతి సాధించి, ఈ నెల 8 వ తేదీన హైదరాబాద్ లోని రామంతాపూర్ లోని అరోరా కాలేజ్ లో జరిగే రాష్ట్ర స్థాయి శ్లోక కంఠస్థ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, విద్యార్థుల కు శృతి తో పాటేలా కృషి చేసిన ఉపాధ్యాయురాళ్లు కొమ్ము సృజన, శాంత లక్ష్మి, రాజమణి లను అభినందించారు. కరస్పాం డెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## గ్రంథాలయ చైర్మన్ నివాసంలో గణపతి హోమం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ నివాసంలో గురువారం గణపతి హోమం, సత్యనారాయణ వ్రత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ లు పూజలో పాల్గొనగా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు . ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ ,మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత దంపతులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి కనీ వినీ ఎరుగని రీతిలో ఎంతో అభివృద్ధి చెందుతుందని ,జిల్లా ప్రజలు అందరికీ ఆయా రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు . అనంతరం పట్టణంలోని నీరుకుల రోడ్డులో గల అయ్యప్ప దేవాలయంలో పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో సభ విజయవంతం

**-కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలు కృతజ్ఞతలు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పెద్దపల్లి లో జరిగిన యువ వికాసం సభ ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో జరిగిన సభకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు ,మహిళలు, యువకులు ,పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బిరుదు కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో పెద్దపల్లికి వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులు మంజూరి కావడం, పెద్దపల్లి జిల్లాకు బస్ డిపో ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ,రైతుల పక్షాన అన్ని తానే ముందుండి రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజ్జన్నకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాములు, రాజయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

# జిడికె 7 ఎల్ఇపిని సందర్శించిన ఎఎల్‌సి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని జిడికె 7 ఎల్ఇపి గనిని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహమ్మద్ యుసూఫ్ ఏరియా జిఎం బి.వెంకటయ్యతో కలిసి గురువారం సందర్శించారు. ఇటీవల గనిలో జరిగిన ప్రమాద స్థలాన్ని వారు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశమై కంపెనీ నుంచి మృతుని కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందే విధంగా చూడాలని అన్నారు. వారి వెంట వికెపి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, అఫిషియేటింగ్ మేనేజర్ చంద్ర కుమార్, డివైపిఎం శ్యాం ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

# ఉద్యోగి మృతి పట్ల ఓసిపి lలో సంతాపం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని 7 ఎల్ఇపి గనిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన హెడ్ ఓవర్మెన్ సత్యనారాయణకు ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నివాళి అర్పించారు. సైట్ ఆఫీస్ వద్ద సంతాప సభను ఏర్పాటు చేసి సత్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి 1లో ఓవర్మెన్‌గా పని చేసి మంచి సూపర్ వైజర్‌గా పేరు సంపాదించుకొని పదోన్నతి పరీక్షలలో ఉత్తీర్ణులై అండర్ గ్రౌండ్ అనుభవం కోసం బదిలీపై వెళ్లిన సత్యనారాయణ ప్రమాదవశాత్తు గనిలో మృతి చెందడం చాలా విచారకరమన్నారు. వారి కుటుంబానికి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గని మేనేజర్ ఉదయ్ హరిజన్, రక్షణ అధికారి శ్రీనివాస రావుతోపాటు వివిధ యూనియన్ల పిట్ సెక్రటరీ జి.వెంకటస్వామి, డిటి రావు, బి.మల్లారెడ్డి, హెడ్ ఓవర్మెన్ డి.తిరుపతి రావు, గని ఉద్యోగులున్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఎన్నిక

**- అభినందించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్, న్యాయవాది గోదావరిఖనికి చెందిన పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తన గెలుపునకు సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈసందర్భంగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పెద్దెల్లి తేజస్వి ప్రకాష్‌ను అభినందించారు.

# ఎఐటియుసి పూర్వ అధ్యక్షున్ని పరామర్శించిన సింగరేణి సిఅండ్ఎండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) పూర్వ అధ్యక్షుడు వై.గట్టయ్యను సింగోణి సిఅండ్ఎండి ఎన్. బలరాం బుధవారం పరామ ర్శించారు. గట్టయ్య ఇంటికి సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం వెళ్లి పరా మర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వం ్గా కోలుకోవాలని ఆకాంక్షించారు. సింగరేణి ఆర్జీ 1, 2, 3 జిఎంలు డి.లలిత్ కుమార్, బి.వెంకటయ్యతోపాటు ఇతర అధికారులున్నారు.

# కార్మికులకు ప్రమోషన్ లెటర్స్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1 సిఎస్‌పిలో పని చేస్తున్న కార్మికులకు అధికారులు ప్రమోషన్ లెటర్స్‌ను గురువారం అందజేశారు. కన్వేయర్ ఆపరేటర్, హెల్పర్‌లుగా శంకర్, నరేష్, రవిలకు పదోన్నతి లభించగా, హెచ్ఓడి దాసరి శ్రీనివాస్, ఎస్ఇ బి.హరీష్ కుమార్, ఎఐటియుసి డిపార్ట్‌మెంట్ కార్యదర్శి బండి మల్లేష్ వారికి ప్రమోషన్ లెటర్లను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, బుడిమె సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఛార్జ్ హ్యాండ్ రఘుపతి, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ రాజేశ్వర రావు, మెకానికల్ ఫోర్‌మెన్ బాబు లాల్, యాక్టింగ్ ఛార్జ్ హ్యాండ్ బి.సమ్మయ్య, కెమిస్ట్ శ్రీనివాస్, కార్మికులు, మహిళ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వివరించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాలప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల లో ఎన్నికైన వారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, గురువారం ఆయన మల్యాల లో జరిగిన కార్యక్రమంలో, ఉమ్మడి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన ముత్యం శంకర్, మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శనిగర తిరుపతి, ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన నాగులపేట సంజీవ్ గౌడ్ లను అభినందించి



సన్మానించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తినీ శ్రీనివాస్ గౌడ్, వెలమ లక్ష్మారెడ్డి, మేక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## ఆర్నకొండ సింగిల్ విండోలో రైతులకు అవగాహన సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని అర్నకొండ గ్రామంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ ఐ సి ఎం శ్యాం కుమార్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు దీనికి కేంద్ర ప్రభుత్వం మంత్రుత్వ శాఖ సహకార సంఘానికి కేటాయించడం జరిగిందని రైతులకు అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు గాని సబ్సిడీ లోన్ గాని రైతులకు అనేక రకాలుగా సేవలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘం అధ్యక్షులు మినపల తిరుపతిరావు మరియు సంఘ సీఈవో మరియు కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చీకటి



కుమారస్వామి సంఘ సభ్యులు గాండ్ల రవీందర్ పశువుల సుధాకర్ మానుపాటి లచ్చయ్య మరియు సంఘ సభ్యులు రైతులు సహకార సంఘ అవగాహన సదస్సుకు పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ వైఫల్యాలపై అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు

మల్యాల/ప్రభాతవార్త



2023 అసెంబ్లీ ఎన్నికల లో 100 రోజుల్లో 6 గ్యారంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదేళ్ల పదవి కాలం మేనిఫెస్టో హామీలను నెరవేస్తామని ప్రజలను మభ్యపెట్టి,ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని , కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరోసారి మోసం చేసిందని నిరసిస్తూ గురువారం బిజెపి శ్రేణులు మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు వినతిపత్రం సమర్పించారు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల గారడి ఆరు అబద్ధాలు 66 మోసాలుగా ఉన్నాయని ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు, కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు బోట్ల ప్రసాద్ బొబ్బిలి వెంకటస్వామి మాజీ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ గాజుల మల్లేశం , రాజశేఖర్ రాచర్ల రాములు, మల్లేష్ యాదవ్, జనగం రాములు బాబు రాకేష్ నక్క ఆనందం కొక్కర మల్లేశం, జవాజి రాజ్ కుమార్ భరత్ కుమార్ సంకుర్తి తిరుపతి ,నీలం రవి, డబ్బు గోవర్ధన్ రెడ్డి ,రుత్తకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### ....జగిత్యాల డీఈవో రాము



మల్యాల/ప్రభాతవార్త మల్యాల మండలంలోని కస్తూర్బా పాఠశాలను గురువారం జగిత్యాల జిల్లా విద్యాధికారి కె ,రాము ఆకస్మికంగా సందర్శించారు, ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరు, వంటశాల తో పాటు కూరగాయలు పప్పు దినుసుల నాణ్యతలను పరిశీలించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఇందుకు ఫుడ్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు,అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో విద్యను అభ్యసించి ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు, టెన్త్ లో 100 మార్కులు సాధించే విధంగా విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించాలన్నారు, ఆయనతోపాటు మల్యాల మండలం విద్యాధికారి జయ సింహారావు కస్తూర్బా ప్రత్యేక అధికారి స్రవంతి పాల్గొన్నారు

## అంజన్న ఆలయంలో హనుమాన్ చాలీసా విష్ణు సహస్రనామ పారాయణం

మల్యాల/ప్రభాతవార్త

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా గురువారం సహస్రనామార్చన అభిషేకాలు వేద పారాయణం నిర్వహించారు, మధ్యాహ్నం సామూహిక భజన అనంతరం ప్రసాద వితరణ జరిపి సాయంత్రం వేద పాఠశాల విద్యార్థులచే హనుమాన్ చాలీసా విష్ణు సహస్రనామ పారాయణం, తదుపరి దేవస్థాన అర్చకులచే ప్రవచనం నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



## అడవులు వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

మల్యాల/ప్రభాతవార్త



అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మోహినుద్దీన్ అన్నారు, గురువారం ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మల్యాల మండలం రామన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు ఓబులాపూర్ సెక్షన్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అడవుల ను రక్షించుకోవాలని, అడవికి నిప్పు పెడితే మానవ మనుగడకు ముప్పే నని, అంతేకాకుండా అడవిలో సంచరించే వన్యప్రాణులను వదించరాదని, వీటిని అతిక్రమించితే చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు, అంతేకాకుండా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వన సంరక్షణ వన్యప్రాణుల రక్షణకు పాటుపడాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో ఓబులాపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి టి రత్నమ్మ, బీట్ అధికారులు ఈ ,ప్రవీణ్ కుమార్, ఎండి వాసిం పాల్గొన్నారు,

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోనిచాకుంట గ్రామానికి చెందిన గాలిపెల్లి భక్కయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి శాసన సభ్యులు మెడికల్ సత్యం పరామర్శించారు. అలాగేచొప్పదండి పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన పందిళ్ళ రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగన్న, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, పెద్ది రాజేందర్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పెంపుదలకు రైతులు అవగాహన కలిగి ఉండాలి

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మల్యాల, తాటిపల్లి ,మానాల, నూకపల్లి రైతు వేదిక ల లో గురువారం ప్రపంచ మృతిక ( నే ల)దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా రైతులు తమ నేల యొక్క ప్రాముఖ్యత భూసారం కాపాడడానికి అవగాహన కలిగి ఉండాలని భూసారని పెంపొందించడానికి గాను పచ్చి ఎరువులు జనుము జీలుగును పెంచి భూమిలో కలియ దున్నాలని వ్యవసాయ అధికారులు సూచించారు, అలాగే ప్రతి రైతు మట్టి నమూనాలను పరీక్ష చేసుకొని పంటలకు సిఫార్సు చేసిన విధంగా రసాయనిక ఎరువులను వాడాలని, వరి పంట కోతల తర్వాత అవశేషాలను కాల్చకూడదని దీనివలన దుష్ప్రభావాల గురించి వివరించారు,కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి చంద్రిక ఏఈవోలుమంజుల కారుణ్య శ్రీనివాస్ల తో పాటు రైతులు పాల్గొన్నారు

## కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు

-- ప్రణవ్ బాబు

**జమ్మికుంట హుజురాబాద్, ప్రభాత వార్త:** త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం ఆయన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన రాహుల్ ను అభినందించారు. నియోజకవర్గం నుండి యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 28 మంది అభ్యర్థులు పోటీ పడగా చల్లూరి రాహుల్ భారీ మెజార్టీతో గెలిచాడని, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతికి ఈ ఎన్నిక నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్, మండల మాజీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 అబద్ధాలు... 66 మోసాలతో కాంగ్రెస్ పాలన

- పాలకులు మారిన మారని పాలన
- బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ
- ఆరు గ్యారెంటీలపై బిజెపి బైక్ ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త.



6 అబద్దాలు... 66 మోసాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి చేసుకుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వేములవాడ పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి గుడి మీదుగా బ్రిడ్జీ వరకు 200కు పైగా ద్విచక్ర వాహనాలతో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ 15వేల రైతు భరోసా ఇవ్వలేదని, రైతు కూలీలకు 12వేల భృతి వట్టి మాయ మాటలేనని, ఆడబిడ్డలకు ప్రతి నెల ఇస్తానన్న 2500 రూపాయలు ఎక్కడని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అరకొరగా అందిస్తున్నారని, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లబ్ధిదారులందరికీ అందలేదని, సొంతింట్ల కలగానే మిగిలిపోయాయని, 4లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఒక్క పునాదైనా వేయలేదని, 5లక్షల విద్యా భరోసా కార్డు ఉత్తమాటలు గానే మిగిలిపోయాయని, మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ హామీ అబద్ధమేనని, వృద్ధులకు ఇంకా 4వేల పెన్షన్ ఇవ్వలేదని అన్నారు. కానీ దోపిడీలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం దొందు దొందేనని, అప్పుడు కాళేశ్వరంతో లక్ష కోట్ల దోపిడీ జరిగితే ఇప్పుడు మూసీ పేరుతో లక్షన్నర కోట్లకు ఎసరు పెట్టారని, ధనిక రాష్ట్రానికి అప్పుల కుప్పల్లో ముంచారని, ఏడాదిలోనే 80వేల కోట్ల అప్పులు చేసి గత ప్రభుత్వం విధానంగా పాలన కొనసాగిస్తున్నారని, పాలకులు మారిన పాలన మారలేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు రేవంత్ సర్కార్‌ను నిద్రపోనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు గోపు బాలరాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## వేములవాడ కెజిబివి సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడలోని కెజిబివి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. వేములవాడలోని కెజిబివి పాఠశాలను ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సందర్శించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుత కెజిబివి పాఠశాల రోడ్డు కమాన్ నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల లోపలికి ఉందని, పాఠశాలకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదని, రోడ్డు గుంతల మయంగా మారిందని, పాఠశాల లోపలికి ఉండటం ద్వారా తల్లిదండ్రులు వెళ్లాలన్న రవాణా సౌకర్యం కూడా లేదని, ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రయాణించాల్సి వస్తుందని, అత్యవసర సమయంలో రాత్రిపూట రావాలన్న ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అదేవిధంగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విష పురుగులు వచ్చే ప్రమాదం ఉందని, ఆకతాయిలు సైతం పాఠశాల చుట్టూ పక్కలకు వెళ్లే అవకాశం ఉందని, ఇంకుడు గుంత లేకపోవడం వల్ల మురుగు నీరు బయటకు వచ్చి ఈగలు, దోమలు వస్తున్నాయని, విద్యార్థినీలు అనారోగ్యాలకు గురవుతున్నారని, వెంటనే స్పందించి కెజిబివికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల సాయి భరత్, కదారి శివ తదితరులున్నారు.

## రేపు ఆటో బంద్‌ను జయప్రదం చేయండి

- జై హనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ (జెఎసి), రాజన్న సిరిసిల్ల జిల్లా ఆటో యూనియన్ (జెఏసి) ఆధ్వర్యంలో రేపు ఆటో బంద్‌ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అల్లె శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఆటో బంద్‌లో జిల్లాలోని ఆటో డ్రైవర్స్ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొనరావుపేట మండల కేంద్రంలో జైహనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ బస్సు కారణంగా ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 10లక్షల రూపాయల సహాయం అందించాలని, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారంగా సంవత్సరానికి 5వేల రూపాయలు ఇవ్వాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను రూ.10లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలని, 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మండల అధ్యక్షుడు వీరమల్ల బాపు రెడ్డి, ఉపాధ్యక్షుడు వేల్పుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి శ్రీను, మధుకర్, కార్యదర్శి రాజేశం, దయాకర్, మండల జెఏసి అధ్యక్షుడు హరీష్, నిమ్మపల్లి అధ్యక్షుడు లచ్చయ్య, నిజాంబాద్ అధ్యక్షుడు లింబాద్రి, బాబు, ఉత్తేమ్ శ్రీను, శ్రీను తదితరులున్నారు.

## మాజీ వైస్ ఎంపిపి మాతృమూర్తికి పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం తల్లి కొమురవ్వ అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకునేలా మంచి చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు వెంట మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ఉన్నారు

## చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాలు ఎన్నిక

చందుర్తి డిసెంబర్ 5 ప్రభాతవార్త :



చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన సంతపురి బాలు 1539 ఓట్లను కైవసం చేసుకొని విజయం సాధించాడు,.గత రెండు నెలల క్రితం జరిగిన ఆన్లైన్ ఎన్నికల్లో ప్రత్యర్థి ఆదిత్య 502 వచ్చాయి, దీంతో సంతపురి బాలు 1027 ఓట్ల మెజారిటీ గెలుపొందినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల నిర్వా హకులు ప్రకటించారు.. సంతపురి బాలు భారీ మెజారిటీతో గెలుపొం దడంతో ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా సంతపురి బాలు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మందుకు సాగుతామన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాలు అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మండల విద్యాధికారి

చందుర్తి ,డిసెంబర్ ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఎన్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఫుడ్ క్వాలిటీ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ షెడ్, స్టోర్ రూమ్ లో ఉన్న వంట సామాగ్రిని పరిశీలించారు. భోజనంలో పోషక పదార్థాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు.



# వేములవాడ వార్త



## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

చందుర్తి డిసెంబర్ 5 ప్రభాతవార్త :



అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని వేములవాడ అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రాఘవేందర్ రావు అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో అడవుల, వన్య ప్రాణుల సంరక్షణ, అడవి ప్రాంతానికి నిప్పు తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై డిప్యూటీ రేంజ్ అధికారి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి రాఘవేంద ర్ రావు మాట్లాడుతూ అడవుల సంరక్షణతోనే వాతావరణం సమతుల్యం అవుతుందన్నారు, అటవీ శాఖ అధికారులతో మాత్రమే అడవుల సంరక్షణ సాధ్యం కాదని, ప్రజలు కూడా భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అడవుల నష్టానికి అడవి మంటలు అత్యంత ప్రమాదకరమని, అడవుల్లో ఒక్కసారి మంటలు వ్యాపిస్తే అదుపు చేయడం చాలా కష్టమన్నారు. వీటి నివారణకు ముందు జాగ్రత్త చర్యలుగా అగ్నిమాపక మార్గాలను తయారు చేయడం మంటలను నియంత్రించడానికి రసాయనాలను వ్యాప్తి చేయడం, అడవి ప్రాంతంలో ఉన్న ఎండిన ఆకులను, ఎండిన చెట్లను తొలగిస్తున్నామన్నారు. అడవులన్నీ నాశనం అయితే పర్యావరణం సమతుల్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద వ్వుల అశోక్, రమేష్ రావు, అడవి శాఖ సిబ్బంది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని నిజామాబాద్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన మ్యాకల ప్రభాకర్ రెడ్డిని కొనరావుపేట రెడ్డి సంఘం కులబాంధవులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాసా రవిందర్ రెడ్డి, క్యాషియర్ కస్తూరి రణధీర్ రెడ్డి, కోశాధికారి కోమిటి శ్రీనివాస్ రెడ్డి, సంఘం సభ్యులు కస్తూరి మధుకర్ రెడ్డి, కస్తూరి సంజీవ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు కొరెడ్డ రమేష్ రెడ్డి, కస్తూరి చంద్ర రెడ్డి తదితరులున్నారు. మ్యాకల ప్రభాకర్ రెడ్డికి నిజాంబాద్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా రెడ్డి సంఘం తరుపున కులబాంధవులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు, రేపు జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

- ఇన్‌స్పైర్ అవార్డ్స్, మనక్ ప్రదర్శనలు

వేములవాడ, ప్రభాతవార్త.

నేడు, రేపు వేములవాడ ప్రభుత్వ హైస్కూల్‌లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్, ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ప్రదర్శనలు ప్రారంభం సందర్భంగా మధ్యాహ్నం 2గంటల నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సందర్శనార్థం అనుమతించబడుతారని తెలిపారు. 7న ఉదయం నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలను సందర్శించేందుకు అనుమతించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

### 7న జరిగే రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయండి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద గురువారం ఆటో డ్రైవర్స్ తో కలసి పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార స్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు ఏ మాత్రం ప్రయత్నం చేయలేదని అన్నారు. కేంద్రం లో ఉన్న ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు , మ్యానిఫెస్టోలో క్యాబ్ డ్రైవర్ల కు, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేస్తామని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారనీ అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఆ హామీలు నెరవేర్చలేదని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని అన్నారు. వారిని ఆదుకోవడానికి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. యాక్సిడెంట్స్ భీమాను 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2019 నూతన మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని, దీంతో పాటు అన్ని రకాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ నెల 7 న జరిగే బందు పిలుపులో రవాణా రంగ కార్మికులు, డ్రైవర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఆటో, టాటా ఏసి, టాటా మ్యాజిక్ డ్రైవర్లు అశోక్, గుడిపెల్లి శ్రీనివాస్, జంజర్ల రమేష్, తుంగల రాజు, బోరగాల్ల వెంకటేష్, ఈశ్వర్, బందారి సమ్మయ్య, టి.నరేష్, ఎన్.స్వామి, అక్కపాక శ్రీను, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

రామగిరి ప్రభాతవార్త:



ఈ నెల 7న మంథని నియోజకవర్గంలో ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం ఆవరణలో నిర్వహించనున్న దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు లేదా అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలన్నారు. ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు నిధులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. బీసీ బంధు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, నిధులు పెంచుతూ బీసీ బంధు అమలు చేయాలని కోరారు. దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ విజయవంతానికి విద్యావంతులు, మేధావులు, ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, చిప్పకూర్తి సత్యనారాయణ, ఆవునూరి రాయాలింగు, కూనమల్ల రాయనర్సు, మట్ట నర్సయ్య, అగ్గిమల్ల నర్సయ్య, భూపెల్లి మల్లేష్, దాసరి రాంచంద్రం పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆటల పోటీల్లో ప్రతిభ చాటాలి

### ఎంఈఓ విజయ్ కుమార్

రామగిరి ప్రభాతవార్త :



దివ్యాంగులు ఆటల పోటీల్లో ప్రతిభ చాటాలని కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈఓ విజయ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉర్దూ మీడియం హెచ్ఎం ఖలీదా బేగం మరియు జిల్లా పరిషత్ పాఠశాల కమాన్ పూర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి సరళ గ్రామ పంచాయతీ కార్యదర్శి కాని గంటి రాజ్ కుమార్, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు శారదా దేవి, పి ఈ టి రేణుక తో పాటు సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగులను దివ్యాంగుల మాదిరిగా చూడకుండా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. నేడు దివ్యాంగులు ఎందరో ఉన్నత స్థాయి ఉద్యోగాలు కూడా చేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు ప్రభాకర్, మేడగొని, శ్రీనివాస్ ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ధ్యేయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మండల్ నాయకులు మిరల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు, కూతురి రాజు, లీజీప్ రెడ్డి, జంగం సత్తయ్య పాల్గొన్నారు..

## ఈ నెల 7న ఆటోల బంద్ విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త:

ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 7 న నిర్వహించనున్న బంద్ విజయవంతం చేయాలని ఆటో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు మట్ట నర్సయ్య, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు కందుల నర్సింగంలు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గురువారం ఆటో జేఏసీ బంద్ కు సంబందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్ల జీవనం, జీవనోపాధి అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేలు ఆర్థిక సహాయం అందజేయాలని, రవాణా రంగా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహాలక్షి ఉచిత బస్సు పథకం వల్ల ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 10 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను 10 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరాశిస్తూ ఈ నెల 7న ఆటోల బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే రోజు ఆటోలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు ఆటో బంద్ విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సంకరి కుమార్, కొసన మల్లయ్య, జంగపెల్లి తిరుపతి, సుంకిత సదయ్య, సుంచు శ్రీనివాస్, కాస రవి, ఒరగంటి మల్లేష్, దీకొండ రమేష్, బుర్ర సిద్దు, ఖాజాఫాషా, షారుక్, అబ్జల్, కూనమల్ల రాయనర్స్, కేశెట్టి రమేష్, అమీర్ ఖాన్, మానక ఓదెలు, భూంపెల్లి ఓదెలు, కామెర నర్సయ్య, పిడుగు లక్ష్మణ్, సెల్పూరి కొమురయ్య, ఎం. డి చాంద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గుతుంది

### - మండల వ్యవసాయాధికారి అనూష

ముత్తారం, డిసెంబర్ 05, ప్రభాతవార్త.



పంట కోత తరువాత వరికొయ్యలు, అవశేషాలను కాల్చడం వల్ల భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు మృతి చెందడం, తద్వారా భూసారం తగ్గుతుందని మండల వ్యవసాయాధికారి అనూష తెలిపారు. ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలంలోని ముత్తారం, మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల్లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ పరీక్ష విధానం, సాయిల్ హెల్త్ కార్డు, లాభాలు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, హారిక, శ్రీలేఖ, రైతులున్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో తల్లిదండ్రులు తోడ్పడాలని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. గురువారం మంథని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తాము ఎంత చదువు చెప్పినా ఇంటివద్ద ఎలా చదువుతున్నారో అనే విషయమై పేరెంట్స్ తెలుసుకొనే ప్రయత్నం చేయాలన్నారు. ఇంటి వద్ద పిల్లలు సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కోకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తల్లిదండ్రులు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అమృత కలశం పంపిణీ

రామగిరి ప్రభాతవార్త:



నిరుపేదలను ఆదుకోవడం ద్వారా సంతృప్తి కలుగుతుందని, ఆదిశగా ప్రతి నెలా మొదటి ఆది వారం శ్రీసత్య సాయి సేవా దల్ మరియు లయన్స్ క్లబ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా శ్రీసత్యసాయి సేవాదళ్ ప్రతినిధి నూక రమేష్ లయన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నిరుపేద 15 కుటుంబాలకు 20 వేలు విలువగల అమృత కలశం పేరుతో కమాన్పూర్ ఉమ్మడి మండలం తదితర ప్రాంతాల్లో శ్రీసత్యసాయి మరియు కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు సేవదళ్ ప్రతినిధులు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ ప్రతినిధి నూక రమేష్ సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానవ ధర్మాన్ని, మానవతా విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి చెప్పిన సూక్తులను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. ప్రతినెల మొదటి ఆదివారం సామాజిక సేవా కార్యక్రమాలు చేపతునట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్ పొన్నం నవీన్ కుమార్, బొజ్జ నరసింహ చారి, లక్ష్మణ్ ,లక్ష్మణామూర్తి పాల్గొన్నారు.

# మోటారు కార్మికులు 7న బంద్‌ను జయప్రదం చేయండి

**- తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ప్ర.కా నరేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల7న బంద్‌లో మోటారు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఈ.నరేష్ పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద 7న బంద్‌లో పాల్గొనాలని కోరుతూ ప్రచారంలో భాగంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో పని చేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేదని, ఉపాధి గ్యారెంటీ లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్ని ఆటో, క్యాబ్, మోటార్ కార్మిక సంఘాల జెఎసి ఇచ్చిన బంద్‌లో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవి, ఎం.కొమురయ్య, ఆటో డ్రైవర్లు మల్లేశం, మేకల సతీష్, సమ్మయ్య, కె.సంపత్, టి.భూమయ్య, ఎం.సుధాకర్ రెడ్డి, కె.కోటి, బాబు, బాలరాజు, శ్రావణ్, తిరుపతి, సారయ్య, రమేష్ తదితరులున్నారు.

## రైతులకు వ్యవసాయంపై మెలకువలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల రైతు వేదికలో రైతులకు పంటలపై అవగాహన సమావేశాన్ని వ్యవసాయ అధికారులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ మృతిక దినోత్సవం వేడుకలు జరిపారు ఏ ఈ ఓ సరోజిని మాట్లాడుతూ రైతులు అనవసరంగా రసాయన ఎరువులు వాడవద్దని, భూసార పరీక్షలు చేయించుకొని పరీక్షలకు అనుగుణంగా తగు మోతాదులో ఎరువులు వాడాలని, అలాగే వరి కోత తర్వాత గడ్డి కోయిను తగలబెట్టొద్దని కొయ్యను తగలబెడితే అందులో జీవించే భూమికి మేలు చేసే మేలు జాతి పురుగులు నశిస్తాయని దానివల్ల భూమి సారవంతం కోల్పోతుందని భూమి సారవంతం కోల్పోయినట్లయితే పంట దిగుబడి తగ్గుతుందన్నారు. అవసరమైతే రైతులు వ్యవసాయ రంగ శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బురరాములగౌడ్ బుర్ర తిరుపతి, రంగు ప్రభాకర్ శ్యాంసుందర్ రెడ్డి, పూదరి బుచ్చయ్య, చేపూరి మహేందర్ హనుమంతు, కత్తి లచ్చయ్య పలువురు రైతులు తదితరులు

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:





మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పెగడ పల్లి మం డలం మద్దులపల్లి గ్రామా నికి చెందిన పురు షోత్తం అనిల్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పెగడ పల్లి మండలం మ్యాక వెంకయ్య పల్లి గ్రామానికి చెందిన కొండం మధుసూదన్ రెడ్డి లు ఎన్నికయ్యారు. గత రెండు నెలల క్రితం ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆన్లైన్ ద్వారా నిర్వహించగా, బుధవారం ఎన్నికల ఫలితాలు విడుదల చేశారు, రెండోసారి ఎన్నికైన పురుషోత్తం గౌడ్, మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ఎన్నికలలో మా విజయానికి కృషి చేసిన శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగల శ్రీనివాస్ ,శోభారాణి ,కడారి తిరుపతి, పూసల తిరుపతి ,సంధి మల్లారెడ్డి , బండారు శ్రీనివాస్, తడగొండ రాజు , గోగూరి సత్తిరెడ్డి సురకాంటి సత్తిరెడ్డి, చాట్ల విజయభాస్కర్ ,చెట్ల కిషన్ , కుంచె రాజేందర్, దీకొండ మహేందర్, ప్రవీణ్ కుమార్లకు , ఓట్లు వేసి గెలిపించి నయూత్ కాంగ్రెస్ నాయకులకు, సహకరించిన కార్యకర్తలం దరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో యూత్ కాంగ్రెస్ ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## జాతరకు ముస్తాబైన మల్లిఖార్జున స్వామి ఆలయం

**-నేటి నుండి 29 వ తేది వరకు జాతర ఉత్సవాలు**

గొల్లపెల్లి ,ప్రభాతవార్త :



మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు ముస్తాబైన దొంగ మల్లన్న దేవాలయం విద్యుత్ దీపాలు, చలువ పందిళ్ళు వేసి అలంకరించి ముస్తాబు చేశారు .జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో ప్రతియేటా డిసెంబర్ నెలలో పండగ వాతావరణం నెల కొంటుంది గ్రామం లో ప్రసిద్ధి గాంచిన మల్లిఖార్జున స్వామి(దొంగ మల్లన్న) దేవస్థానం. 11 వ శతాబ్దం లో నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతారు.పోలాస పాలకులకు చెందిన ఆవులను కొంతమంది దొంగిలించి తీసుకెళ్తున్న సమయంలో మార్గమధ్యలో మల్లన్నపేటకు వచ్చేసరికి రాత్రి అవ్వటంతో కొంతమంది వారిని గుర్తించారని దాంతో భయపడిపోయిన దొంగలు తమను గ్రామస్తులు గుర్తించకుండా ఆవుల రంగు మారిస్తే గుడి కట్టిస్తామని మొక్కుకున్నారని దొంగల మొరాలకించిన శివయ్య వారి మొక్కును తీర్చారు దీంతో స్వామివారికి ఆ దొంగలంతా కలిసి రాత్రికి రాత్రే గుడిని నిర్మించారని స్థానికులు చెబుతుంటారు అలా ఈ ఆలయానికి దొంగ మల్లన్న ఆలయంగా ప్రసిద్ధి గాంచింది అప్పటినుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం నేటి నుండి ఈనెల 29వ తేదీ ఆదివారం, బుధవారం ఏడువారాలపాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు.నేడు స్వామి వారి కళ్యాణం, ఏడవ తేదీ దండి వారం, 9వ తేదీ నాగవెల్లి తో ప్రారంభమై 29వ తేదీ ఆదివారంతో జాతర ఉత్సవాలు ముగుస్థాయి. మల్లికార్జున స్వామిని గొల్ల, కురుమలు ఆరాధ్య దైవంగా ఆరాధిస్తారు.అది, బుధ వారాలలో భక్తులు వేకువజామున ఆలయం వద్దకు చేరుకుని తాము పండించిన బియ్యం, బెల్లంతో వండిన బోనాన్ని గొల్ల,కురుమల డమరుకం చప్పుల్లతో భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారికి నైవేద్యం సమర్పిస్తారు. స్వామివారిని దర్శించుకునేందుకు దూరం ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులకు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి బస్సులు,ఆటోలు ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు.భక్తుల వాహనాలకు పార్కింగ్ సమస్యలు, దర్శన సమయం లో ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## పిల్లల్లో సృజనాత్మకతను పెంచే విధంగా అంగన్వాడి పాఠశాలలు

**-ధర్మపురి సిడీపీఓ వాణిశ్రీ**

ఎండపల్లి ,ప్రభాత వార్త:



మండలంలోని చర్లపల్లి గ్రామంలో ,ప్రజా పాలనా వేడుకలు జరుపుకోవడం జరిగింది..ఇందులో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూప దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల తల్లులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మదర్స్ కి అందరికీ మీటింగ్ ఏర్పాటు చేసి అంగన్వాడి సెంటర్లో ఉన్నటువంటి సౌకర్యాలపై అవగాహన కల్పించడం జరిగింది.ధర్మపురి సిడిపిఓ , బి వాణిశ్రీ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు కి ఏమాత్రం తీసిపోకుండా ప్రీస్కూల్ సిలబస్ ఇంగ్లీషు తెలుగు గణితం సృజనాత్మకత సాంకేతిక ఇంకా అనేక రకాల పరిజ్ఞానాన్ని అంగన్వాడీ టీచర్స్ అందిస్తున్నారనీ 3 సంవత్సరాల నుండి నాలుగు సంవత్సరాల వరకు ప్రత్యేకంగా మూల్యాంకనం చేస్తూ వాళ్లు కార్యక్రమాల్లో ఎలా పాల్గొం టున్నారు ఏమైనా లోపాలు ఉన్నాయా,అని అను నిత్యం గమనిస్తూ తల్లిదం డ్రులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో ,తహశీల్దార్‌లు మాట్లాడుతూ పిల్లలకి ప్రీస్కూల్ నిర్వహించడంతో పాటు మంచి పోషక విలువలు ఉన్నటువంటి ఆహారాన్ని గర్భిణీలకు పిల్లలకు అందిస్తున్నారని అంగన్వాడీ టీచర్ల సేవలు గొప్పవి అని తెలిపారు.అనంతరం ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ , సిడిపిఓ వాణిశ్రీ, ఎంపీడీవో రవీందర్ , తహశీల్దార్ రవికాంత్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గురుకులాల నిర్వహణలో ఫెయిల్ అయిన ముఖ్యమంత్రి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

గొల్లపల్లి , ప్రభాతవార్త :



వ్యాప్తంగా గురుకుల పాఠశాలల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పెగడపల్లి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల వసతి గృహాన్ని సందర్శించడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ వెళ్లగా వారిని గురుకుల పాఠశాల లోకి పోలీసులు అనుమతించలేదు. ప్రధాన గేటుకు తాళం వేసి ఉండడంతో విద్యార్థినిల సమస్యలు తెలుసు కుంటానని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని కోరగా అనుమతించలేదు దాంతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గేటు వద్దనే విద్యార్థినిలతో మాట్లాడి వారికి పాఠశాలలో అందిస్తున్న వసతులు సరైన విధంగా ఉన్నాయా, భోజన సదుపాయాలు అన్ని సౌకర్యాలు బాగున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 48 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందారని 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారని అన్నారు. వరుసగా జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం గురుకలాల నిర్వహణపై ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందని అన్నారు కెసిఆర్ పాలనలో గురుకుల పాఠశాలలో విజయవంతంగా నిర్వహి ంచి విద్యార్థుల్లో విశ్వాసం పెంచామన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ పాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు గురుకులాలపై విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు.మార్కెట్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్ రావు.మాజీ ఎంపీపీ, జెడ్పిటిసి నక్క శంకరయ్య, గోస్కుల జలంధర్,మాజీ సర్పంచు లు నేరేళ్ళ గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, ఎరవేని రమేష్,మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్,బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు ఆవారి చందు, మండల యూత్ ఉపాధ్యక్షులు సల్లూరి శోభన్ గౌడ్,కూన రాజేందర్, మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు ఒరుగంటి అశోక్ రావు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, నాయకులు కొక్కుల భూమయ్య, బోయపోతూ గంగాధర్, కాంపెల్లి హన్మండ్లు, గోలి గంగారెడ్డి,క్యాతం రవీందర్ రెడ్డి,రత్నం,రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత షుగర్ పరీక్షల క్యాంపు విజయవంతం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 05:

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువ్నార లయన్స్ క్లబ్ సభ్యులు చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్ సిటిమెన్ టైలర్ లో ఉచిత షుగర్ టెస్ట్ క్యాంపు నిర్వహించారు.ఇందులో భాగంగా టైలరింగ్ కార్మికులకు, ఇతరులకు 60 మందికి టెస్ట్ చేసి షుగర్ అధికంగా ఉన్న వారిని డయాబెటాలజిస్ట్ డాక్టర్లకు సంప్రదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాటి పాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, సామల శ్రీహరి, శ్రీరాముల సుదర్శన్, కట్ల శ్రీనివాస్, వడ్లగట్ట గోపి, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లిమక్తలో పశు వైద్య శిబిరం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో పశుగణావృద్ధి కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య, గర్భకోశ వ్యాధి, చూడి పరీక్షల శిబిరాన్ని గురువారం నిర్వహించారు. శిబిరంలో దూడలలో నట్టల నివారణ మందులు తాగించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ సాహితి, సూపర్ వైజర్ రాములు, గోపాల మిత్ర శ్రీకాంత్, అజయ్, దినేష్, విజయ డైరీ మేనేజర్ శ్రీజ, సూపర్ వైజర్ దేవరాజ్, అధ్యక్షులు చిద్రవేణి ప్రభాకర్, పాడి రైతులున్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ అక్రమ అరెస్టులు సరికాదు

## రైతాంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఇప్పటికి నెరవేర్చకపోవడం సరికాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు జిల్లా కేంద్రంలోని జిల్లా బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్ట్ లను ఖండించిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.....భారతదేశంలో 1978 లో ఇందిర గాంధీ హయాంలో ఎమర్జెన్సీ ఉన్నట్టు ఇప్పుడు తెలంగాణాలో ఎమర్జెన్సీ తలపిస్తున్నదని... మాట్లాడితే అరెస్ట్ లు, జుట మాటలు... ప్రజలను నమ్మిస్తూన్నాడు...ఇచ్చిన హామీలు నెరవేర్చాలని... ప్రతిపక్ష పార్టీ గా ప్రజలకు అండగా ఉంటాం... రేవంతరెడ్డి కి ఊహించని పదవి వచ్చిందని.. పిచ్చి మాటలు బంద్ చేయాలనీ, ఇచ్చిన హామీలు అమలు చేసి మంచి పాలన అందించాలని హితవు పలికారు.. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కంప్లైంట్ ఇస్తే ఎ సి పి,సీఐ, ఫిర్యాదు తీసుకోకపోవడం... తిరిగి కౌశిక్ రెడ్డి పై కేసు పెట్టడం, మాజీమంత్రి హరీష్ రావు గారిపై మరియు జగదీశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే ల పై అక్రమ కేసులు పెట్టడాన్ని జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం...మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...తెలంగాణ లో పోలీస్ రాజ్యాంగం నడుస్తుంది..కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా, మౌళిక సదుపాయల కల్పన... మంచి పరిపాలన అందించారని... ఫ్రెండ్లీ పోలీస్ విధానం స్నేహపూర్వక వాతావరణం వుండేదాని... ఇప్పుడు పోలీస్ లను ముందు పెట్టుకొని.. అక్రమ అరెస్ట్ లు... నాయకుల పర్మిషన్ లేకుండా పోలీస్ లు వ్యవహరించే పరిస్థితి లేదు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విషయంలో ఫిర్యాదు చేయడానికి వస్తే తన మీదే కేస్ పెట్టడం... ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ కేసులు పెడుతున్నారని.. హరీష్ రావు గారిపై అక్రమ కేసులు, కేటీఆర్ గారిపై కేసులు పెట్టాలని చూస్తున్నారు... రక్షణ, శాంతి భద్రతాలను కాపాడాల్సిన పోలీస్ వ్యవస్థను అక్రమ అరెస్ట్ ల పట్ల హెచ్చరిస్తున్నాం..మేము హామీలు నెరవేర్చాలని అడగటం తప్పా... ప్రభుత్వాన్ని ప్రశ్నించవద్దా... ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు... గురుకుల పాఠశాల విద్యార్థుల భోజనం విషయంలో విద్యార్థులు ఆందోళన చేపడితే.. దీని వెనుక బి ఆర్ యస్ హస్తం ఉందనడం.. మద్దతుగా గురుకుల లకు వెళితే అరెస్ట్ లు...ప్రభుత్వం... ప్రజలకు జవాబుదారితనం ఉండాలి..రైతురుణమాఫీ, రైతు భరోసా గురుంచి రైతులు ప్రశ్నిస్తున్నారని.. గురుకుల విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని... మంచి పరిపాలన అందించి.. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ... అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండించారు...దావ వసంత సురేష్ గారు మాట్లాడుతూ.. ప్రజాపాలన అని చెప్పి.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన చేస్తున్నారని.. గురుకుల విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టని మీరు విజయోత్సవాలు దేనికి చేసుకుంటున్నారు.. ఆడవాళ్లను కోటీశ్వర్లు చేస్తామంటున్నారు.. ముందు కళ్యాణలక్ష్మి తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీ...ఇవ్వాలని ఏద్దేవా చేశారు.. మాజీ మంత్రి హరీష్ రావు గారు ,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గార్ల అక్రమ అరెస్ట్ లను ఖండించారు.. ఇచ్చిన హామీలు నెరవేర్చి మంచి పాలన అందించాలని తెలిపారు.. ఈ కార్యక్రమం లో హరిచరణ్ రావు, లోక బాపు రెడ్డి, గోస్కుల జలంధర్, మాధవ రావు, వొళ్లెం మల్లేశం, గంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

*గొల్లపల్లి ,ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు.6 వ తేది నుండి ఈ నెల 29 వ తేది వరకు జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవ ఏర్పాట్లు,పార్కింగ్ ప్రదేశాలు మరియు ఆలయ పరిసరాలను పరిశీలించారు. జాతర సందర్భంగా మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆలయ పరిసరాలలో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ్యాలని సూచించారు అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.డీఎస్పీ రఘు చందర్, ఎస్సై చిర్ర సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్ గౌడ్ పోలీస్ సిబ్బంది ,ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు

### అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 43వ వార్డు లో 10లక్షలతో డ్రేయిన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ వాడ ,హనుమాన్ వాడ వ్యవసాయ ఆధారిత ప్రాంతం. రోడ్ల వెడల్పు నిమిత్తం డ్రైనేజీ స్లాబ్ ల నిర్మాణం..వార్డు కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయి. సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులకు టెండర్ పూర్తి అయ్యింది అని తెలిపారు.గత ప్రభుత్వం లో చేసిన కాంట్రాక్టు బకాయిలు 5 కోట్లు ఈ ప్రభుత్వం లో చెల్లించడం జరిగింది అని అందువల్లనే మళ్ళీ పనులు జరుగుతున్నాయి అని అన్నారు.జిల్లా కేంద్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా.ముఖ్యమంత్రి సహకారం ఉందని,జగిత్యాల అభివృద్ధికి 100 కోట్ల తో అభివృద్ధి పనులకు భూమి ప్రతిపాదనలు పంపడం జరిగింది అన్నారు.గంజ్ నాలా పై స్లాబ్ నిర్మాణం ఆలస్యం స్థానిక ప్రజల సమస్య కొంత ఉందని,అధికారులు,ఛైర్మెన్ గారు పరిశీలన చేయాలి అన్నారు.ముఖ్యమంత్రి గారితో కలిసి జగిత్యాల ప్రాంత అభివృద్ధి కృషి చేస్తా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కోట్ల లో సిఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేశాం అన్నారు.సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ ఫిర్దోస్ తరున్నం,తిని శరన్, ,కౌన్సిలర్లు,నాయకులు, యూత్ నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# చర్చనీయాంశంగా మారిన పెద్దపల్లి ఎంపీ వ్యాఖ్యలు

*పెద్దపల్లి ప్రభాతవా*



బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువజనోత్సవ యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనగా సభలో ఆసక్తికర మాటలు చోటుచేసుకున్నాయి. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ అడ్మినిస్ట్రేషన్, ప్రోటోకాల్ ప్రకారం నన్ను పిలిచినా పిలువకపోయినా పెద్దపల్లి ప్రజల కోసం నేనెప్పుడూ మీ వెంటే ఉంటానని అనడం పై సభలో ఎంపీ మాటలు చర్చనీయాంశంగా మారాయి. సభ పై ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కసారిగా ఎంపి వంశీ వైపు చూసారు. పెద్దపల్లిలో పార్లమెంటు నియోజకవర్గంలో రాజకీయాలు ఏం జరుగుతోందని, అభివృద్ధి పనులు,అలాగే ప్రోటోకాల్, శిలాఫలకాలపై పేర్లు ఏలా పెడుతున్నారో సమాచారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను కోరినట్లు సమాచారం.

# 1లక్ష 50వేల రూపాయ ల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణానికి చెందిన మతీన్ షరీఫ్ ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో భాదపడుతుండగా వార్డు నాయకులు ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం 1 లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి ని సిఎం సహాయ నిధి ద్వారా షరీఫ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమాల రాజ్ కుమార్, మోబిన్, మొయిన్, జమీల్ జమ్మూ,అజాం, పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షున్ని అభినందించిన ఎమ్మెల్యే

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సాయికుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలవగా సాయికుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ , ప్రభాత్ సింగ్ ఠాగూర్,బోయినపల్లి శరత్ రావు, రంగుమహేష్, వంశి బాబు, గాదే కార్తీక్, ఏనుగుల రాజు ,శ్రీనివాస్,మణికంఠ, ఈశ్వర్ ,శ్రీ శాంత్ రావు, రోహిత్ ,విశాల్ ,వైష్ణవ్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయాలి

**- ఎస్టీయురాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయకుండా కేవలం స్పౌజ్ , మ్యూచువల్ , మెడికల్ గ్రౌండ్స్ ఇచ్చినంత మాత్రాన 317 జీవో బాధితులకు న్యాయం చేసినట్లు ఎంత మాత్రం కాదని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎస్టియు భవన్ లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్వత రెడ్డి మాట్లాడుతూ 317 జీ.ఓ. బాధితుల సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘంతో ఒరిగింది ఏమీ లేదని కాలయాపన మాత్రమే జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు బేషరతుగా స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటాయించి న్యాయం చేయాలన్నారు. గెలవగానే స్థానికత ఆధారంగానే ఉద్యోగ ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తక్షణమే అమలు చేయడం ద్వారా 2000 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందని ప్రభుత్వానికి సూచించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయుల ప్రమేయం లోని ప్రత్యేక కమిటీల ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించాలన్నారు. 5 వేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బి.ఈ.డి, డి.ఈ.డి ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ఎస్జీటీ ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ , రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రవి , రాష్ట్ర కార్యదర్శి సిర్గంచ రవీందర్ , రాజోజి భూమయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు మేకల ప్రవీణ్ , శివరామకృష్ణ, అఖిల్, రవూఫ్, తిరుపతి చారి, రాజేష్, ప్రభాకర్, రమేష్, వెంకటేష్, గంగాధర్ వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు..

## మెళకువలను వర్క్‌షాప్‌లు దోహదం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పనిలో మెళకువలను నేర్చుకునేందుకు వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహద పడుతాయని తెలంగాణ ఫొటో, వీడిఓ గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఫ్యూజీ ఫిల్మ్ కంపెనీ మెంటార్ ఎస్‌కె.హుస్సేన్ అన్నారు. పెద్దపల్లి జిల్లా, రామగుండం, ఎన్టీపీసీ, ఎఫ్‌సిఐ, అంతర్గాం ఫొటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా ఫ్యూజి ఫిల్మ్స్ కంపెనీ ఆధ్వర్యంలో అయాన్ష్ బాంకెట్ హాల్‌లో ఆర్ట్ ఆఫ్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కెమెరాలు, బిజినెస్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. అనంతరం మోడల్‌తో ఫొటోషూట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫొటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్, ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లా కుటుంబ భరోసా ఇన్‌ఛార్జ్ సూరి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా సలహాదారులు మోదంపల్లి రామస్వామి, రామగుండం అసోసియేషన్ అధ్యక్షులు అర్జునపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి గుమ్ముల నవీన్, కోశాధికారి మెండే శంకర్, ఫ్యూజీ ఫిలిం కంపెనీ ప్రతినిధులు సత్య, రూపేష్, కల్యాణ్‌తోపాటు సుమారు 150 మంది ఫొటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షున్ని అభినందించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సాయికుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలవగా సాయికుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్ , ప్రభాత్ సింగ్ ఠాగూర్,బోయినపల్లి శరత్ రావు, రంగుమహేష్, వంశి బాబు, గాదె కార్తీక్, ఏనుగుల రాజు ,శ్రీనివాస్,మణికంఠ, ఈశ్వర్ ,శ్రీ శాంత్ రావు, రోహిత్ ,విశాల్ ,వైష్ణవ్, తదితరులు పాల్గొన్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శనలకు వేళాయె..

## 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు అవకాశం

## ఈనెల 6 7 తేదీలలో ప్రదర్శనలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

చిట్టి బు ర్రలకు గట్టి పదును పెట్టే సమయం ఆసన్నమైంది. నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలిచే వైజ్ఞానిక ప్రదర్శనలకు జిల్లా ముస్తాబవుతోంది. జగిత్యాల లో ఏకకాలంలో 202324 విద్యా సంవత్స రానికి సంబంధించి జిల్లాస్థాయి ప్రేరణ వైజ్ఞానిక ప్రదర్శన (ఇన్స్పైర్ అవార్డు మనక్) తో పాటు 202425 సంబంధిత బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు జరగను న్నాయి. ఇందుకోసం జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. 10 శాతం మేర ఎంపిక..: రెండు రకాల పోటీల్లో జిల్లాస్థాయి ప్రదర్శనలు జరగనున్నాయి. 6 10వ తరగతి చదివే అన్ని యాజమాన్యాలకు చెందిన బాలబా లికలు పోటీ పడనున్నారు. వాటిల్లో మెరుగైన వాటికి పెద్దపీట వేయను న్నారు. ఇప్పటికే ప్రేరణ పోటీలకు ఎంపి కైన వారి ఖాతాల్లో రూ.10 వేల చొప్పున జమయ్యాయి. ప్రతిభ ఆధారంగా మొత్తం ప్రదర్శనల్లో 10 శాతం మేర నమూనాలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయ నున్నారు. అంశమైదేనా ఎంచుకుని పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటితే, జాతీ యరాష్ట్ర స్థాయి, అనంతరం రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లే అవకాశం ఉంటుంది.బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రధాన అంశం. సుస్థిర అభివృ ద్ధిలో సాంకేతికత పాత్ర. ఏడు ఉప అంశాలుగా ఉంటాయి. ప్రతి ఉప అంశంలో సీనియర్, జూని యర్ విభాగాల్లో ఒక ప్రాజెక్టు చొప్పున మొత్తం 14 నమూనా లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయ నున్నారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయి కి, అక్కడి నుంచి దక్షిణ భార తదేశస్థాయి, తుదిగా జాతీయ స్థాయి వరకు వెళ్తాయి. ప్రయోజనాలు అనేకం..జాతీయస్థాయి ప్రదర్శనలకు ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత సాంకేతిక శాస్త్ర సంస్థల్లో నిర్దేశిత కోర్సులు అభ్య సించేందుకు రిజర్వేషన్ వర్తింపజేస్తారు. ఇన్స్పైర్ పోటీల్లో భాగంగా రాష్ట్రపతిభవన్లో అత్యుత్తమంగా నిలి చిన 10 ప్రదర్శనలకు జపాన్ కు చెందిన సకూర సంస్థ భాగస్వామ్యంతో పేటెంట్ హక్కులు కల్పిస్తారు. అవసరం మేర ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. భావిశాస్త్రవేత్త లుగా ఎదిగేందుకు ఈ దశలో బాటలు పడనున్నాయి.జిల్లాలోని వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యా ర్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. బాల వైజ్ఞానిక ప్రదర్శన. రెండు రకాల పోటీలు నిర్వహించనున్న నేప ధ్యంలో నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఎంఈవోలు కన్వీనర్లుగా, గెజిటెడ్ హెచ్ఎంలు కో కన్వీనర్లుగా, ఉపాధ్యాయులు సభ్యులుగా సైన్స్ ఫెయిర్ నిర్వహణకు ఏర్పాటు చేశామని తెలిపారు. జగిత్యాల జిల్లా స్థాయి.. సైన్స్ ఫెయిర్ డిసెంబర్ 6, 7 వ తేదీలలో జగిత్యాల లోని ఓల్డ్ హై స్కూల్ ( పాత బస్టాండ్ సమీపాన) జరగనున్న సందర్భంగా సైన్స్ ఫెయిర్ లో పాల్గొనే పాఠశాల ల విద్యార్థులందరూ కూడా వారి ప్రాజెక్ట్స్ కు సంబంధించిన వివరాలను రైట్ అప్స్ రెండు సెట్స్ తయారు చేసుకొని ఒక సెట్ ను మొదటి రోజు 6 న రిజిస్ట్రేషన్ కౌంటర్లో ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది .ఇంకో సెట్ వారి వద్ద ఉంచుకోవాలి. రైట్ హౌస్ పైన పైన హెచ్ఎం సంతకం చేసి, స్టాంపు చేయించగలరు అదేవిధంగా ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రాజెక్ట్స్ సంబంధించిన డాక్యుమెంటేషన్ కూడా మొత్తం ఉంచుకోగలరు. జ్యూరీ మెంబర్స్ వచ్చినప్పుడు వారికి ఇవ్వవలసిన అవసరం లేదా చూపించవలసిన ఉంటుంది. దీనిని పాల్గొనే అందరు గమనించి సంసిద్ధం చేయించగలరు...... 6 న ఉదయం 9 గంటల వరకు చెరగలరు...... విద్యార్థుల సందర్శన మొదటి రోజు కోరుట్ల,మెట్పల్లి డివిజన్ లోని మండలాల పాఠశాలలు ,రెండవ రోజు జగిత్యాల డివిజన్ ల మండలాల పాఠశాలలు ఉదయం 10.00 నుండి 5 గంటల వరకు సందర్శన చేయవచ్చు. .... బాల వైజ్ఞానిక ప్రదర్శన కు ఒక పాఠశాల నుండి ఒక గైడ్ టీచర్ మాత్రమే రావలెను ( ఎన్ని ఎగ్జిబిట్స్ ఉన్ననూ) ..నియామకం అయినా ఇన్స్పైర్ అవార్డ్స్ విద్యార్థులు తప్పకుండా ఎగ్జిబిట్ తో హాజరు కావాలి.అని జిల్లా విద్యాధికారి శ్రీ రాము తెలిపారు ప్రదర్శన వివరాలు ప్రేరణ వైజ్ఞానిక ప్రదర్శన..మొత్తం 65 మంది విద్యార్థులుబాల వైజ్ఞానిక ప్రదర్శన.. మొత్తం గూగుల్ ఫారం ద్వారా అందిన, దరఖాస్తులు 214 ఎక్సిబిట్లు ప్రదర్శన లో ఉంటాయని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు.

## ఎన్ ఎస్ యూ ఐ జాయిన్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

ప్రభుత్వ విప్‌జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం ఎన్ ఎస్ యూ ఐ జాయిన్ పోస్టర్ ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆవిష్కరించారు. చెట్టె భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి విభాగం నాయకులు ఉన్నారు.

## రేచపల్లి గ్రామంలో పోలం బాట కార్యక్రమం

సారంగాపూర్ ప్రభాతవార్త:



మండలం లో రేచపల్లి గ్రామం లో విద్యుత్ శాఖ ఆధ్వర్యం లో పొలం బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు . జగిత్యాల రూరల్ ఏడిఈ(ఒపి) శ్రీ సింధు శర్మ ,ఏఈ ప్రవీణ్ రైతులతో సమావేశం నిర్వహించారు, వారు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే, వ్యవసాయ మోటార్లకు కేపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని, వార్షిక వ్యవసాయ విద్యుత్ బిల్లులను సమయానికి చెల్లించాలని సూచించారు.వ్యవసాయ క్షే త్రరైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో ఏవైనా



సమస్యలు , సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి స్థానిక అధికారులకు సంప్రదించాలని విద్యుత్ అధికారులు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది వ్యవసాయ క్షేత్రాలకు చేరుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం రూపకల్పన చేసిన రాష్ట్ర దిలీద్, టీజీఎన్‌పీడీసీఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి కి మండల విద్యుత్ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఇబ్రహీం,లక్ష్మారెడ్డి,ప్రసాద్ గౌడ్, లావణ్య రాథోడ్ బేర మహేష్, లైన్ ఇన్స్పెక్టర్ గంగాధర్, లైన్ మెన్ రవీందర్, రుద్ర జగన్ ప్రవీణ్,రైతులు పాల్గొన్నారు

## బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**పభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్ద పీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ జి. సునీత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జగిత్యాల డిపో మేనేజర్ సునీత , కోరుట్ల డిపో మేనేజర్ , మెట్పల్లి డిపో మేనేజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర

**కాంగ్రెస్ నాయకులకు విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల పిలుపు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెసు నాయకులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారు. గురువారం జగిత్యాల ఇందిరభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. తాటిపర్తి వినూత్న రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, తదితరులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించగా వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. అర్హులైన పేదవారికి అప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన నాయకులకు లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పిలుపునిచ్చారు. దేశంలోనే ఏ రాజకీయ పార్టీ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదని చెబుతూ ఆనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా నిర్ణయం తీసుకొని దేశంలో రైతాంగానికి లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశారని అన్నారుతెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో బిజెపి కానీ ఇతర ఏ పార్టీ కూడా అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొంతున్నదని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు గాజంగి నందయ్య, చరిష్మా రెడ్డి, బండ శంకర్, నక్క జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్నంమదూకర్ రెడ్డి, కొంద్ర రామచంద్రారెడ్డి, కృష్ణహరి, జితేందర్ యాదవ్, బేతి శంకర్ రెడ్డి, వేముల సుభాష్, మహేందర్ రెడ్డి, సుభాష్, పిప్పరి అనిత, నాగిరెడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

7ఎల్ఇపి గనిలో ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ ఓవర్‌మెన్ సత్యనారాయణ కుటుంబ సభ్యులను సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కంపెనీ నుంచి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. జిఎం వెంట ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి నెహ్రూ, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం శ్యాం ప్రసాద్, యూనియన్ నాయకులు జిగురు రవీందర్, శ్యాంసన్ తదితరులున్నారు.

## దంత వైద్య శిబిరానికి చక్కని స్పందన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగిరి మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్‌లో గోదావరిఖనికి చెందిన శ్రీకాంత్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొనగా, వైద్యులు దంత పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్లు సునీల్, మోహన్, వెంకటేష్, రేణుక, సిరిచందన, ప్రహర్ష, సంధ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ జి.మానస, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషాపై బహిరంగ విచారణ చేస్తున్నామని, దీనిలో ఆసక్తి కలిగిన బిసి కుల సంఘాలు, ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతులపై డిడికేటెడ్ కమిషన్‌కు వ్యక్తులు, నమోదిత నమోదు కానీ అసోసియేషన్లు, వారి వాధనలకు మద్ధతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెఇటీరియల్‌సాక్షలును సంబంధిత విషయాలను కోరుకుంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొన్న విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని పేర్కొన్నారు.

## జాతీయ పురస్కారంకు దుర్గం ప్రమీల నగేష్ దంపతులు ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారి క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే, భగవాన్ బుద్ధ జాతీయ పురస్కారాలకు ఎన్టీపీసీకి చెందిన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులు ఎంపికయ్యారు. ఈ నెల 8న దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతి బా పూలే, సావిత్రి బాయి పూలే పురస్కారాల ప్రదానోత్సవం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్‌పి సుమనాక్షర్, డాక్టర్ జై.సుమనాక్షర్‌లు హాజరవుతారని, దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను తెలిపారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు ఎన్నిక..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యువజన సంఘాల ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా హోరాహోరిగా జరిగాయి. యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ఎస్‌యూఐలో అంచలెంచలుగా ఎదిగి, విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేసిన కృషికి విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తనపై విశ్వాసంతో, అత్యధిక శాతం ఓట్లు వేసి గెలిపించినందుకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విప్లవోత మ్రకమైన మార్పులు తీసుకురావడానికి అందరితో కలిసి కృషి చేస్తానని ఈ సందర్భంగా నాగరాజు అన్నారు. తన గెలుపు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వివిధ కుల సంఘాల పెద్దలకు, విద్యార్థి సంఘాల నాయకులకు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు. ఈ ఎన్నికతో తనకు మరింత బాధ్యత పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో, యువతకు పెద్దపీట వేస్తుందని, యువతి, యువకుల సమస్యల కోసం ముందుండి పనిచేస్తానని నాగరాజు అన్నారు. నాగరాజు ఎన్నిక పట్ల జమ్మికుంట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,

## యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడుగా బుడిగ శ్రీకాంత్ విజయం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట మండల అధ్యక్షునిగా 21 మంది పోటీ చేయగా ఆ ఫలితాలను యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ డిసెంబరు 4 బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో 870 మెజారిటీ ఓట్లతో జమ్మికుంట పట్టణానికి చెందిన బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండల అధ్యక్షుడుగా విజయం సాధించారు. యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ.... ఇటీవల జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 21 మంది పోటీ చేయగా, హోరా హోరీ పోటీలో తనకు యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు అండగా నిలిచి 870 ఓట్ల మెజారిటీతో గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం జమ్మికుంట మండల యువతీ, యువకుల, విద్యార్థిని, విద్యార్థుల విజయమని, నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని బుడిగె శ్రీకాంత్ తెలిపారు. నా గెలుపుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## మల్లన్న సన్నిధిలో తల నీలాల బహిరంగ వేలం

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పుట్టు వెంట్రుకలు ప్రోగు చేసుకొను హక్కు తేదీ 112025 నుండి 31122025 వరకు ప్రోగు చేసుకునే హక్కు కొరకు 10 డిసెంబర్ 2024 న ఉదయం 10 గంటలకు ధరవత్తు సొమ్ము 80 వేల రూపాయలు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని ఇతర సమాచారం కొరకు ఆలయ కార్యాలయంలో సంప్రదించగలరని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. బోయినిపల్లి మండలంలోని కోరెం నుండి నల్లగొండ వరకు తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. తదనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నూతన భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూస రవీందర్, పర్లపెల్లి వేణుగోపాల్, ముదుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఏనుగుల కనకయ్య, మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, అనుముల హరికృష్ణ, మండల నాయకులు, అదికారులు పాల్గొన్నారు. .

